

పండుగల సందర్భంగా విద్యార్థులకు శుభవార్త... మంత్రి లోకేష్ చొరవతో ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు రూ.400 కోట్లు విడుదల చేశారు. గత వైసీపీ ప్రభుత్వం మిగిల్చిన రూ.4,000 కోట్లలో ఇప్పటివరకు కూటమి ప్రభుత్వం రూ.1,600 కోట్లు చెల్లించింది.

ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ



బుధవారం 01.10.2025

INK OF TRUTH

# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 33 | సంచిక - 166 | www.journalistfile.com | పేజీలు 8 | వెల : రూ.5.00


# పెట్టుబడులకు ఏపీ అత్యుత్తమం



**పెట్టుబడులను ఆకర్షించడంలో మాకు ట్రాక్ రికార్డు ఉంది**


**వివిధ రంగాల్లో పెట్టుబడులకు అపారమైన అవకాశాలు**

**విశాఖలో జరిగే భాగస్వామ్య సదస్సుకు పారిశ్రామిక వేత్తలు రావాలి**

**సీఐఐ పార్టనర్షిప్ కర్టెన్ రైజర్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు**

**ఢిల్లీ:** భారతదేశంలో పెట్టే పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ రాష్ట్రంగా ఉంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ స్థానంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం ద్వారా పరిశ్రమలకు అనుమతులిస్తామని తెలిపారు. వివిధ రంగాల్లో అపారమైన అవకాశాలను అందిపుచ్చుకోవాలని సీఎం పిలుపునిచ్చారు. మంగళవారం ఢిల్లీలో జరిగిన సీఐఐ పార్టనర్షిప్ సమ్మిట్ కర్టెన్ రైజర్ కార్యక్రమానికి కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ తో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. నవంబర్ 14, 15వ తేదీల్లో విశాఖలో నిర్వహించే భాగస్వామ్య సదస్సుకు హాజరుకావాలని దేశ విదేశాలకు చెందిన పారిశ్రామిక వేత్తలను, వివిధ దేశాల రాయబారులను సీఎం చంద్రబాబు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."విశాఖలో నిర్వహించే 30వ భాగస్వామ్య సదస్సుకు పారిశ్రామిక వేత్తలను, వివిధ దేశాల రాయబారులను సాదరంగా ఆహ్వానిస్తున్నాం. నవంబరు 14, 15వ తేదీల్లో సీఐఐ భాగస్వామ్య సదస్సు జరుగుతుంది. పరిశ్రమలకు అనువుగా ఉండేలా లాజిస్టిక్స్ ను అభివృద్ధి చేస్తున్నాం. రాష్ట్రంలో పోర్టులు, ఎయిర్ పోర్టులు, రహదారుల నిర్మాణం చేపడుతున్నాం. సంపద సృష్టికి పెట్టుబడులు రావాలి, సంపద సృష్టిస్తేనే పేదరికాన్ని నిర్మూలించగలం. ప్రధాని మోదీ వికసిత్ భారత్ 2047 రూపొందిస్తే.. మేం స్వర్ణాంధ్ర 2047 విజన్ రూపకల్పన చేశాం. ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దటమే స్వర్ణాంధ్ర విజన్ లక్ష్యం. దీని కోసం 10 సూత్రాలను ఆధారంగా చేసుకుని పని చేస్తున్నాం. లాజిస్టిక్స్, డీప్ టెక్నాలజీ, ప్రాడెక్టు పర్ఫెక్షన్ లాంటి కీలకమైన లక్ష్యాలను పెట్టుకున్నాం. సమీకృత అభివృద్ధి అనేది ఇప్పుడు ఓ నినాదం... పీ4 ద్వారా సమీకృత అభివృద్ధి సాధ్యం. స్పేస్, ఎలక్ట్రానిక్స్, డ్రోన్స్, ఏరోస్పేస్ సిటీలను ఏపీలో ఏర్పాటు చేస్తున్నాం." అని సీఎం చెప్పారు.

**స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మా విధానం :** "2026 జనవరి నాటికి ఏపీ రాజధాని అమరావతిలో క్వాంటం కంప్యూటర్ పనిచేయటం ప్రారంభిస్తుంది. ఆ తదుపరి రెండేళ్లలో క్వాంటం కంప్యూటర్ పరికరాలను ఉత్పత్తి చేసే దశకు చేరుకుంటాం. 15 శాతం వృద్ధిరేటు లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ పని చేస్తోంది. పనిచేసే యువత భారత్‌కు ఉన్న అతిపెద్ద వనరు. ఇదే దేశాభివృద్ధికి కీలకం. పునరుద్పాదక విద్యుత్ రంగంలో 500 గిగావాట్లను దేశంలో ఉత్పత్తి చేయాలని నిర్దేశిస్తే...అందులో ఏపీలోనే 160 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం పెట్టుకున్నాం. ఏపీలో వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు అపారమైన అవకాశాలు ఉన్నాయి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా పరిశ్రమలకు అనుమతులిస్తున్నాం. ఆంధ్రప్రదేశ్ సులభతర వాణిజ్య విధానం అమలు చేయటంలో అగ్రస్థానంలో ఉంది. పోటీ ప్రపంచంలో పెట్టుబడులు ఆకర్షిస్తూ ఉండాలి. సంస్కరణలు ఆలస్యంగా ప్రారంభించినా సాంకేతిక మిగతా 2లో...



## ముఖ్యమంత్రి సహాయనిధి... ఎందరికో ప్రాణదాత



**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్)** ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ,ద్వారా వైద్య సేవలకు, శస్త్ర చికిత్సలకు అవకాశం లేనివారికి, వైద్యసేవలకోసం, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా లభించే ఆర్థిక భరోసా,వారికెంతో తోడ్పాటు నిస్తుందని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు.

స్థానిక రామలింగేశ్వర పేటలోని,తెనాలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం సీఎం రిలీఫ్ ఫండ్ సహాయానికి అర్హత సాధించిన, ఆరుగురికి, వారి కేటాయించిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా అందజేశారు. తుళ్లూరు శివ నాగేశ్వరరావు, ఫణిదపు దుర్గాప్రసాద్, గండికోట షావంత్, వినుకొండ విజయ రామాచార్యులు, వెంపటి బ్రహ్మయ్య, పైడి నరసింహారావు లకు, 5, లక్షల 35వేల రూపాయల నగదు చెక్కులను అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి, వైద్య సేవల నిమిత్తం ఎంతోమంది సహాయాన్ని పొందుతున్నారని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖుద్దూస్, ప్రధాన కార్యదర్శి అశోకవర్ధన్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ మంగమూరి హరిప్రసాద్ , పద్మశాలి వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ జొన్నాదుల మహేష్, ఈదర వెంకట పూర్ణచంద్, మల్లవరపు విజయ్, కేసన కోటేశ్వరరావు, రైతు నాయకులు ఈదర పూర్ణచంద్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వోదయ పథకం కింద నిధులివ్వండి

**వెనుకబడిన ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి ఆ నిధులే కీలకం**

**ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రికి సీఎం చంద్రబాబు వినతి**



**ఢిల్లీ:** ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడిన ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి పూర్వోదయ పథకం కింద నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రాన్ని కోరారు. ఢిల్లీ పర్యటనలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయిన సీఎం ఆమెకు ఈ అంశంపై వినతిపత్రం సమర్పించారు. దేశంలోని తూర్పు ప్రాంతాల్లో ఉన్న రాష్ట్రాల సమగ్ర అభివృద్ధి కోసం పూర్వోదయ పథకానికి శ్రీకారం చుట్టిన నేపథ్యంలో ఏపీపై దృష్టి పెట్టాలని సీఎం విజ్ఞప్తి చేశారు. పూర్వోదయ పథకంలో భాగంగా బీహార్, జార?ండ్, పశ్చిమబెంగాల్, ఒడిశా రాష్ట్రాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌ను ఎంపిక చేశారు. పూర్వోదయ నిధులతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్టు కేంద్ర ఆర్థిక మంత్రికి ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. రాయలసీమలో హార్టికల్చర్, ఉత్తరాంధ్రలో కాఫీ పంట ఉత్పత్తులు, జీడి, కొబ్బరి తోటలు, కోస్తాంధ్రలో ఆక్వా కల్చర్‌ను ప్రోత్సహించేలా ప్రణాళికలు రూపొందించినట్లు సీఎం తన విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు. ఈ రంగాల్లో చేపట్టే ప్రాజెక్టులకు కేంద్రం పూర్వోదయ పథకంలో నిధులు కేటాయిస్తే మంచి ఫలితాలు వస్తాయని ముఖ్యమంత్రి వివరించారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో ఎకనమిక్ డెవలప్మెంట్ కు పూర్వోదయ పథకం అమలు ఎంతో దోహదం చేస్తుందని అన్నారు. వెనుక బడిని ప్రాంతాల ఆర్థిక అభివృద్ధికి దోహదం చేసేలా ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించాలని సీఎం చంద్రబాబు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్ ను కోరారు. అనంతరం కేంద్ర జలశక్తి శాఖామంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అ-య్యారు. పోలవరం పనుల పురోగతిని గురించి కేంద్రమంత్రికి సీఎం వివరించారు.



## ఇకపై ఇళ్ల నిర్మాణానికి రూ.1 ఫీజు

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేదలు, మధ్యతరగతి వర్గాలకు పండగపూట శుభవార్తను అందించింది. పేదలు, మధ్యతరగతి వర్గాలకు ఇళ్ల నిర్మాణాన్ని సులభతరం చేయడానికి కీలక నిర్ణయం తీసుకుంది. 50 చదరపు గజాల వరకు స్థలంలో, గ్రౌండ్ ఫ్లోర్ లేదా గ్రౌండ్ ప్లస్ 1 అంతస్తుల (G+1) నివాస భవనాల నిర్మాణానికి ప్రత్యేక అనుమతి అవసరం లేదని ప్రభుత్వం ప్రకటించింది. అలాగే ఇంటి నిర్మాణ రిజిస్ట్రేషన్ ఫీజు కేవలం రూ.1 మాత్రమే వసూలు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు అధికారులకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ఇది రూ.3,000 వరకు ఉండేది. తాజా ఉత్తర్వులతో నగర పాలక సంస్థలు, నగర పంచాయతీల్లో పేద, మధ్యతరగతి వర్గాల ఇళ్ల నిర్మాణానికి సంబంధించి రూ.1 మాత్రమే వసూల్ చేయనున్నారు. ఈ విధానం పేద, మధ్యతరగతి వర్గాలకు తక్కువ ఖర్చుతో ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించడానికి అవకాశాన్ని కల్పిస్తుంది.

# 'ఎయిర్ బస్' పెట్టుబడుల కోసం లోకేష్

**రాష్ట్రంలో ఎయిర్ బస్ పెట్టుబడుల కోసం మంత్రి నారా లోకేష్ కీలక భేటీ**

**న్యూఢిల్లీలో ఎయిర్ బస్ బోర్డుతో సమావేశం**

**రాష్ట్రంలో పెట్టుబడుల అనుకూల వాతావరణాన్ని వివరించిన మంత్రి**

**యూనిట్ ఏర్పాటుకు అవసరమైన పూర్తి సహకారాన్ని అందిస్తామని హామీ**






**న్యూఢిల్లీ:** విమానాల తయారీ సంస్థ, ప్రపంచ ప్రఖ్యాత ఏరోస్పేస్ దిగ్గజం ఎయిర్ బస్ పెట్టుబడుల కోసం రాష్ట్రం మరో ముందడుగు వేసింది. న్యూఢిల్లీలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఏరోస్పేస్ దిగ్గజం ఎయిర్ బస్ సంస్థ పూర్తిస్థాయి బోర్డుతో ఉన్నత స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. ఈ భేటీలో ఎయిర్ బస్ ఛైర్మన్ రెనీ ఒబెర్మన్ తో పాటు ఎయిర్ బస్ ఇండియా, సౌత్ ఏషియా ప్రెసిడెంట్, మేనేజింగ్ డైరెక్టర్ పాల్గొన్నారు. మేకిన్ ఇండియా, స్వదేశీకరణ అవకాశాల అన్వేషణలో భాగంగా ఎయిర్ బస్ బోర్డ్ మొదటిసారి భారతదేశానికి రావడం జరిగింది. మిగతా 2లో...

## ప్రజలకు ఊరట.. ట్రూ అప్ చార్జీల తగ్గింపు దిశగా చర్యలు !



**వచ్చే నెల నుంచి ఏడాది పాటు బిల్లుల్లో తగ్గింపు**

**రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్తు వినియోగదారుల్లో హర్షం**

**ప్రభుత్వం నిర్ణయం చారిత్రాత్మక మంటున్న విశ్లేషకులు**

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్) :** విద్యుత్ చార్జీల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం వల్ల విద్యుత్ వినియోగదారులు హర్షం వ్యక్తం అవుతోంది. ఇప్పటివరకు ఎన్నడూ లేనివిధంగా విద్యుత్ వినియోగదారులనుంచి గతంలో వసూలు చేసిన అదనపు చార్జీలను తిరిగి వినియోగదారులకు చెల్లిస్తామని విద్యుత్ శాఖ అధికారులు ప్రకటించడం విశేషం. దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి ఇప్పటికే ప్రకటనలు కూడా చేశారు ఏపీలో కూటమి సర్కార్ తీసుకున్న ఈ నిర్ణయం ఎంతో గొప్పదని విశ్లేషకులు చెబుతున్నారు. రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా విద్యుత్ చార్జీలను తగ్గించారు. ప్రభుత్వం దసరాకు ఒక విశేషమైన కానుకను మిగతా 2లో...

## పారిశ్రామికవేత్తలకు గమ్యస్థానంగా ఏపీ

- ఏపీకి రండి - పెట్టుబడులు పెట్టండి...దక్షిణ కొరియా కంపెనీలకు మంత్రులు ఆహ్వానం
- సియోల్ లో కొనసాగుతున్న మంత్రులు నారాయణ,జనార్ధన్ రెడ్డి పర్యటన
- కియో కార్స్,లొట్టే గ్రూప్ ప్రతినిధులను పార్టనర్ షిప్ సమ్మిట్ కు రావాలని కోరిన మంత్రులు
- సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో పారిశ్రామికవేత్తలకు గమ్యస్థానంగా ఏపీ ఉందన్న మంత్రులు



**దక్షిణ కొరియా/సియోల్ :** విజనరీ లీడర్ చంద్రబాబు నాయకత్వంలో ఏపీలో స్పీడ్ ఆఫ్ దూయింగట్ బిజినెస్‌ను చేతల్లో చూపిస్తున్నామన్నారు మంత్రులు నారాయణ,బీసీ జనార్ధన్ రెడ్డి.సమర్ధ నాయకత్వంతో కేవలం 15 నెలల్లోనే ఏపీకి 10 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించగలిగామని తెలిపారు..అందుకే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు 2లో...

## ఏపీ పర్యాటక శాఖకు గ్లోబల్ టూరిజం అవార్డు -2025

- ఢిల్లీలో అవార్డు అందుకున్న ఏపీ పర్యాటక శాఖ ప్రతినిధి నిషితా గోయల్



**విజయవాడ (జర్నలిస్ట్ ఫైల్) :** ఆంధ్రప్రదేశ్‌ను భారతదేశంలోని అత్యంత ఆశాజనకమైన పర్యాటక గమ్యస్థానాలలో ఒకటిగా మార్చేందుకు చేసిన అద్భుతమైన కార్యక్రమాలతో ఆంధ్రప్రదేశ్ టూరిజం శాఖను గ్లోబల్ టూరిజం అవార్డు -2025 వరించింది. ఈ మేరకు మంగళవారం ద్వారక ఢిల్లీలోని యశోభూమిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మిగతా 2లో...

## 'ఎయిర్ బస్' పెట్టుబడుల కోసం లోకేష్



(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో ఎయిర్ బస్ ఆధారిత ప్రపంచస్థాయి ఏరోస్పేస్ మ్యానుఫాక్చరింగ్ ఫెసిలిటీతో పాటు దీనికి అనుబంధంగా టైర్-1, టైర్-2 సరఫరాదారుల సహ ఉత్పత్తి యూనిట్ల రూపంలో కలిసి పనిచేసేలా ప్రతిపాదనను మంత్రి లోకేష్ వారి ముందుంచారు. ఏపీలో ఇప్పటికే అందుబాటులో ఉన్న భూమి లభ్యతతో పాటు ప్రాజెక్ట్ వేగవంతంగా పూర్తి, గ్లోబల్ క్వాలిటీ మాన్యుఫాక్చరింగ్, టెక్నాలజీ ట్రాన్స్ ఫర్ కు అనుకూలంగా ఉన్న రాష్ట్ర ఏరో స్పేస్ పాలసీని వివరించారు. తద్వారా రాష్ట్రాన్ని ఎగుమతి ఆధారిత ఏరోస్పేస్ హబ్ గా తీర్చిదిద్దనున్నట్లు వెల్లడించారు.

**ప్రధాన యూనిట్ తో పాటు ఇంటిగ్రేటెడ్ క్లస్టర్ ను ఏర్పాటుచేయండి**

ప్రధాన యూనిట్ తో పాటు సరఫరాదారులు, ఎంఎస్ఎంఈలు, భాగస్వాములు కలిసి పనిచేయగల ఇంటిగ్రేటెడ్ క్లస్టర్ ను ఏర్పాటుచేయాలని మంత్రి నారా లోకేష్ ఎయిర్ బస్ ను కోరారు. దీనివల్ల టైమ్ లైన్ రిస్క్ లు తగ్గడంతో పాటు లోకలైజేషన్ పెరిగి తక్కువ ఖర్చుతో విస్తృతస్థాయిలో తయారీ సాధ్యం అవుతుందని వివరించారు. ప్రస్తుతం అభివృద్ధి చేస్తున్న ఏరోస్పేస్ కారిడార్ లలో అనేక సైటింగ్ ఆప్షన్స్ ఉన్నాయని, అవి ఎయిర్ బస్ ప్రోగ్రామ్ అవసరాలకు, సరఫరాదారుల క్లస్టరింగ్, రవాణ సౌకర్యాలు, భవిష్యత్ విస్తరణలకు అనుగుణంగా ఉంటాయని వివరించారు.

ఈ భేటీ కోసం మంత్రి నారా లోకేష్ ప్రత్యేకంగా న్యూఢిల్లీ వెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వ పెట్టుబడిదారుల ప్రాధాన్య విధానాన్ని, వేగవంతమైన అనుమతులు, సింగిల్ విండో సౌకర్యం, నిర్దిష్ట గడువులోగా ప్రాజెక్ట్ అమలు వంటి అంశాలతో పాటు చంద్రబాబు గారి బ్రాండ్, ప్రపంచస్థాయి పెట్టుబడులను రాష్ట్రానికి రప్పించిన ఆయన ట్రాక్ రికార్డ్ ను వివరించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పై ఏపీ దృష్టి పెట్టిందని తెలిపారు. ప్రపంచ ఏరోస్పేస్ రంగంలో ప్రఖ్యాతిగాంచిన ఎయిర్ బస్ రాష్ట్రంలో యూనిట్ నెలకొల్పేందుకు అవసరమైన పూర్తి ఎకో సిస్టమ్ అందించేందుకు ఏపీ సిద్ధంగా ఉందని స్పష్టం

## పెట్టుబడులకు ఏపీ అత్యుత్తమం




(మొదటి పేజీ తరువాయి)

పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకున్నాం. ప్రస్తుతం జీఎస్టీ 2.0 సంస్కరణల ద్వారా మరింత సులభంగా వాణిజ్యం జరుగుతుంది. కోవిడ్ సమయంలో ప్రపంచానికి వ్యాక్సిన్ అందించగలిగాం. యూపీఐ పేమెంట్ విధానాన్ని సింగపూర్, ఫ్రాన్స్ లాంటి దేశాలకూ పరిచయం చేశాం. ఏపీ సోలార్, పంప్డ్ ఎనర్జీ, పవన విద్యుత్, గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేసేలా ప్రాజెక్టులు చేపట్టాం. ఈ ప్రాజెక్టుల ద్వారా దేశ పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా ఏపీని తయారు చేస్తాం. భారత కర్బన ఉద్గారాల రహిత ప్రయాణంలో కీలక భాగస్వామిగా ఏపీ ఉంటుంది." అని ముఖ్యమంత్రి వివరించారు.

తీర ప్రాంతం మాకున్న బలం : "తీర ప్రాంతంలో ప్రపంచ ప్రమాణాలతో పోర్టులు, పారిశ్రామిక, లాజిస్టిక్స్ కారిడార్ల నిర్మాణం చేస్తున్నాం. అడ్వాన్స్డ్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ప్రోత్సహిస్తాం, రైతులకు లబ్ధి కలిగేలా బిగ్ టెక్ కంపెనీలకు ఏపీ కీలక స్థానంగా మారుతోంది. సెమీకండక్టర్లు, ఇతర ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులతో గ్లోబల్ టెక్ పవర్ హౌస్ గా భారత్ మారుతుంది. సహజ పర్యాటక ప్రాంతాలు ఏపీకి ఉన్న అతిపెద్ద వనరు, విద్య, వైద్య రంగాల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయి. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోంది. అమెరికా తర్వాత ఇదే రెండో అతిపెద్ద కేంద్రం అవుతుంది. ఏపీలో మాన్యుఫాక్చరింగ్ పరిశ్రమలు పెద్ద ఎత్తున తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఏపీని సందర్శించిన తర్వాతే ఆ తర్వాతే పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామిక వేత్తలకు పిలుపునిస్తున్నాను. పెట్టుబడులను ఆకర్షించటంలో మాకు ట్రాక్ రికార్డు ఉంది. ఐటీ రంగంతో హైదరాబాద్ ను అభివృద్ధి చేసి అత్యుత్తమ నివాస నగరంగా మార్చాం. ప్రస్తుతం అమరావతి నగరాన్ని గ్రీన్ సిటీగా నిర్మాణం చేస్తున్నాం. అమరావతి సమీపంలో ప్రస్తుతం రోజుకు 7 లక్షల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోంది. కృష్ణా- గోదావరి నదులను అనుసంధానించాం. ఈ ఏడాది ఈ రెండు నదుల నుంచి 5 వేల టీఎంసీల నీరు సముద్రంలో కలిసింది. ప్రపంచంలోని అత్యధిక తలసరి ఆదాయం కలిగిన వ్యక్తులు ఆంధ్రప్రదేశ్ నుంచే ఉన్నారు. సుస్థిరమైన ప్రభుత్వాలు.. సుస్థిరమైన విధానాలు దేశంలో, రాష్ట్రంలో ఉన్నాయి." అని సీఎం చంద్రబాబు చెప్పారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజీత్ బెనర్జీ సహా వివిధ దేశాల రాయబారులు, పారిశ్రామిక వేత్తలు హాజరయ్యారు.

## మహిళల ఆరోగ్య రక్షణకు వైద్య శిబిరం



**తెనాలి, (జర్నలిస్ట్ ఫైల్):** తెనాలి పద్మశాలిపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థనారి సశక్తి పరివార్ అభియాన్ వైద్య శిబిరాన్ని 16వ వార్డు కౌన్సిలర్ దివి అనిత సెప్టెంబర్ 27న ప్రారంభించారు. మహిళల్లో గర్భాశయ, రొమ్ము, సర్వికల్ క్యాన్సర్లను ముందుగా గుర్తించేందుకు దేశవ్యాప్తంగా జరుగుతున్న ఈ కార్యక్రమం ఎంతో ఉపయుక్తమని నోడల్ అధికారి డాక్టర్ వేముల ప్రియాంక పేర్కొన్నారు. శిబిరంలో గైనకాలజిస్ట్లు, పిల్లల వైద్యులు, దంత, కంటి నిపుణులు వంటి వైద్యులు సేవలందించగా, డాక్టర్ సాదా రమేష్ ఆధ్వర్యంలో బాలాజీ రావు పేట వృద్ధాశ్రమంలో ప్రత్యేక శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారిణి పూడి విజయగౌరీ అంగన్వాడి కేంద్రాల్లో అందుతున్న పోషకాహార ప్రాధాన్యతను వివరించారు. లెప్రసి డిపిఎంఓ జంగం శ్యామ్, ఆరోగ్య అధికారులు, సూపర్వైజర్లు, ఆశా, అంగన్వాడి కార్యకర్తలు, స్థానికులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రజలకు ఊరట.. ట్రూ అప్ చార్జీల తగ్గింపు దిశగా చర్యలు !

(మొదటి పేజీ తరువాయి)

విద్యుత్ చార్జీల తగ్గింపు రూపంలో ప్రకటించింది.

2023లో గత వైకాపా ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను ట్రూ అప్ కింద 2024-25 ఆర్థిక సంవత్సరంలో వసూలు చేసింది. దీంతో అప్పట్లో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

అదనంగా చెల్లించిన బిల్లులను వచ్చేనెల నుంచి ఏడాది పాటు సర్దుబాటు చేయాలని ఇప్పుడు అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం

నిర్ణయించింది. దీంతో ప్రతి యూనిట్ కు 13 పైసలు చొప్పున తగ్గే అవకాశం ఉందని చెప్పారు. తాజా సమాచారం ప్రకారం మొత్తం రూ. 920 కోట్ల మేర విద్యుత్ వినియోగదారులకు తిరిగి చెల్లించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పెద్ద ఎత్తున చర్చకు దారితీసింది



గత ప్రభుత్వంలో భారీగా పెరిగిన విద్యుత్ చార్జీలను ఇక పెంచమని ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలోని కూటమి నేతలు హామీ ఇచ్చారు. అయితే గత ప్రభుత్వం విధించిన ట్రూ అప్ చార్జీల వల్ల కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత భారీగా విద్యుత్ బిల్లులు రావడంతో ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే గత ప్రభుత్వం అధిక ధరలకు విద్యుత్ కొనుగోలు చేయడం వల్ల ప్రస్తుత బిల్లుల్లో ఆ మొత్తం వసూలు చేయాల్సివస్తోందని ప్రభుత్వ వర్గాలు చెప్పాయి. ఈ పరిస్థితుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక చొరవ వల్ల విద్యుత్ కొనుగోలు విషయంలో పొదుపు పాటించడం, ఇచ్చిపుచ్చుకునే విధానం పాటించడం వల్ల ప్రస్తుతం సరసమైన ధరలకు విద్యుత్ లభ్యమవుతోంది. దీంతో కొత్తగా చార్జీల పెంపు, ట్రూ అప్ చార్జీలు వసూలు వంటి విద్యుత్ వినియోగదారుల ను ఇబ్బంది పెట్టే పనులకు సర్కార్ ఎలాంటి నిర్ణయం ఇకనుంచి విధానాలకు స్వస్తి తీసుకోబోమని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇది ఎంతో ఊరట కలిగించే విషయమే

ఇక నవంబర్ నుంచి వచ్చే ఏడాది అక్టోబర్ వరకు గతంలో అధికంగా వసూలు చేసిన ట్రూ అప్ చార్జీలను తిరిగి చెల్లించాలని నిర్ణయించడంతో వచ్చే నెల నుంచి కరెంటు చార్జీలు తగ్గనున్నాయి. యూనిట్ కు 13 పైసలు చొప్పున సర్దుబాటు చేయనుండటంతో తొలిసారిగా ట్రూ డౌన్ విధానం తీసుకువచ్చినట్లైంది. ఇప్పటివరకు ట్రూ అప్ అనే పదాన్ని మాత్రమే విన్న ప్రజలు.. ఇప్పుడు ట్రూ డౌన్ విధానంతో కాస్త ఉపశమనం పొందనున్నారని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో డిస్కంలు దాఖలు చేసిన రూ. 2,758.76 కోట్ల ట్రూ అప్ మొత్తానికి సంబంధించి ఏపీఈఆర్సీ రూ. 1,863.64 కోట్లకు ఆమోదం తెలిపింది. దీంతో రూ. 923.55 కోట్లు మిగులు ప్రజలకు తిరిగి ఇచ్చేయాలని నిర్ణయించారు

ఇలా ట్రూ డౌన్ విధానంలో తగ్గిన చార్జీలను నవంబర్ నుంచి వచ్చే ఏడాది అక్టోబరు వరకు సర్దుబాటు చేయనున్నారు. 2024 ఏప్రిల్ నుంచి 2025 మార్చి వరకు వినియోగదారులు వినియోగించిన యూనిట్లకు వర్తింపచేసి ఆ మొత్తాన్ని ఇక మీదట రాబోయే బిల్లులో సర్దుబాటు చేస్తారు. ఉదాహరణకు గత ఏడాది 2024 ఏప్రిల్ లో వినియోగదారులు 100 యూనిట్ల విద్యుత్తు వినియోగిస్తే, ఆ 100 యూనిట్లకు 13 చొప్పున సర్దుబాటు చేయగా, మొత్తం బిల్లుపై 13 రూపాయల వరకు తగ్గుతుందని చెబుతున్నారు.

అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా వినియోగదారులు ఏడాది పాటు వినియోగించిన కరెంటు యూనిట్లు ఆధారంగా బిల్లులను వచ్చే నెల నుంచి అడ్జస్ట్మెంట్ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే విద్యుత్ శాఖ గణాంకాలను కూడా సేకరించింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల విద్యుత్ వినియోగదారులు సానుకూలత వ్యక్తం అవుతోంది.

## పారిశ్రామికవేత్తలకు గమ్యస్థానంగా ఏపీ



(మొదటి పేజీ తరువాయి)

రావాలని దక్షిణ కొరియా పెట్టుబడిదారులను ఆహ్వానిస్తున్నామన్నారు... నవంబర్ లో విశాఖపట్నంలో జరిగే సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ కు రావాల్సిందిగా దక్షిణ కొరియా ఇన్వెస్టర్స్ ను ఆహ్వానిస్తున్నారు.. మూడు రోజులుగా దక్షిణ కొరియా రాజధాని సియోల్ లో పర్యటిస్తున్న మంత్రులు....ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలు ,ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను అక్కడి పారిశ్రామిక వేత్తలకు వివరిస్తున్నారు.

మంగళవారం ఉదయం సియోల్ లో కియా కార్ల పరిశ్రమ ప్రధాన కార్యాలయానికి వెళ్లిన మంత్రులు,ఇఆండియన్ ఎంబసీ,ఏపీ అధికారులకు కంపెనీ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు...కియా సంస్థ స్ట్రాటజిక్ బిజినెస్ ప్లానింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్,గ్లోబల్ ఆపరేషన్స్ డివిజన్ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఇప్పటికే అనంతపురంలో కియా యూనిట్ నుంచి కార్ల ఉత్పత్తిలో ముందంజలో ఉంది..గ్లోబల్ మార్కెట్ లో కియా కార్ల అమ్మకాలు,కియా యూనిట్ ల విస్తరణ పై చర్చ మంత్రులు,కంపెనీ ప్రతినిధుల మధ్య చర్చ జరిగింది..ఏపీలో కియా యూనిట్ కు ప్రభుత్వం అందిస్తున్న సహకారం,ప్లాంట్ విస్తరణ వంటి అంశాలపై చర్చించారు..సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఏపీలో పెట్టుబడిదారులకు కల్పిస్తున్న అవకాశాలను కియా ప్రతినిధులకు మంత్రులు వివరించారు...విశాఖలో నవంబర్ లో జరిగే పెట్టుబడిదారులకు హాజరుకావాలని ఆహ్వానించారు.

మధ్యాహ్నం సియోల్ లో లొట్టే సంస్థ ప్రతినిధులతో మంత్రులు భేటీ అయ్యారు. లొట్టే కార్పొరేషన్ కార్పొరేట్ డెవలప్ మెంట్ టీమ్ హెడ్,మేనేజర్,గ్లోబల్ స్ట్రాటజీ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ తో పాటు ఇతర ప్రతినిధులతో మంత్రులు,అధికారులు సమావేశమయ్యారు .ప్రపంచవ్యాప్తంగా ఫుడ్, కెమికల్స్,ఫార్మా రంగాలలో పెట్టుబడులు పెట్టిన లొట్టే గ్రూప్ ను.. ఏపీకి ఆహ్వానించారు...ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చే వారికోసం ఎలాంటి ఆలస్యం లేకుండా సింగిల్ విండో విధానంలో అనుమతులు,ప్రత్యేకంగా అధికారుల కమిటీతో వందరోజుల్లో పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకున్న విధానాన్ని లొట్టే కార్పొరేషన్ ప్రతినిధులకు వివరించారు. సుస్థిరమైన నాయకత్వంలో పెట్టుబడులు పెట్టేందుకు రావాలని,విశాఖ భాగస్వామ్య సదస్సుకు హాజరుకావాలని ఆహ్వానించారు.

సియోల్ పర్యటనలో మంత్రులతో పాటు దక్షిణ కొరియాలోని ఇండియన్ ఎంబసీ డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్నిషి కాంత్ సింగ్,ఫస్ట్ సెక్రటరీ సంజనా ఆర్యతో పాటు పెట్టుబడులు,మౌలిక వసతుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు,ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పీయూష్ గోయల్,ఏపీఈడీబీ అధికారులు పాల్గొన్నారు.

## ఏపీ పర్యాటక శాఖకు గ్లోబల్ టూరిజం అవార్డు -2025

(మొదటి పేజీ తరువాయి)

ఏపీ ప్రభుత్వ పర్యాటక శాఖ తరపున టూరిజం కన్సల్టెంట్ నిషితా గోయల్ ఈ అవార్డును అందుకున్నారు. నూతన పర్యాటక విధానాన్ని రూపొందించడంలో దార్శనిక నాయకత్వం, గమ్యస్థాన అభివృద్ధిలో ఇన్వెస్టర్లకు అందించిన మార్గదర్శకత్వం, పర్యావరణ అనుకూలమైన కొత్త రాజధానిని నిర్మించడం, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, భారతదేశ పర్యాటక వృద్ధిలో కీలక పాత్ర పోషించడం, పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించినందుకు ఆంధ్రప్రదేశ్ టూరిజంకు అవార్డు కేటాయించామని గ్లోబల్ న్యూస్ నెట్వర్క్ యాజమాన్యం పేర్కొంది. ప్రధానంగా గండికోటను అత్యంత ఆశాజనకమైన కొత్త పర్యావరణ, సాహస గమ్యస్థానాలలో ఒకటిగా విజయవంతంగా నిలపడం, మౌలిక సదుపాయాల కల్పన, ఆతిథ్య సామర్థ్యం, ఉపాధిని పెంచడానికి పీపీపీ విధానంలో గణనీయమైన ప్రైవేట్ రంగ పెట్టుబడులను ఆకర్షించడం, 15 నెలల కాలంలో ప్రఖ్యాత సంస్థలతో 103 ఎంవోయూలను కుదుర్చుకోవడం అవార్డు సాధించడానికి కారణాలు అయ్యాయి. అంతేగాక బీచ్,టెంపుల్, ఎకో టూరిజం ప్రక్రియలతో కూడిన టూరిజం సర్క్యూట్లను అభివృద్ధి చేయడంతో పాటు, యువత భాగస్వామ్యాన్ని, స్థిరమైన పర్యాటక అభివృద్ధిని ప్రోత్సహించడం తదితర కారణాల వల్ల గ్లోబల్ టూరిజం అవార్డుకు ఎంపికైందని ఏపీ పర్యాటకశాఖ ఒక



ప్రకటనలో పేర్కొంది. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, అధికారులు పర్యాటక రంగంపై చూపిస్తున్న ప్రత్యేక శ్రద్ధ వల్లే అవార్డులు సాధించగలుగుతున్నామని పర్యాటక శాఖ ఈ సందర్భంగా పేర్కొంది.

## నేడు ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్టు ఫైల్) :** జిల్లాలో ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమం బుధవారం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో మొత్తం 2,56,904 మంది పింఛనుదారులకు రూ. 111.34 కోట్లు పంపిణీ జరుగుతుందని చెప్పారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులు, మెప్మా, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, గ్రామ వార్డు సచివాలయ అధికారులను ఆదేశించారు. మొత్తం పింఛన్లలో వృద్ధాప్యపు పింఛన్లు 1,18,174., వితంతువులు 70,112., చేనేతకారులు 3,862., గీతకార్మికులు 443., మత్స్యకారులు 570., ఒంటరి మహిళలు 11,330., చర్మకారులు 876., హిజ్రాలు 67., హెచ్.ఐ.వి బాధితులు 2,614., కళాకారులు 77.,

డప్పు కళాకారులు 854., దివ్యాంగులు 24,835., వైద్య సంబంధిత పింఛనుదారులు 1667., సైనిక సంక్షేమం 28., అభయహస్తం 3,994.,

అమరావతి భూముల సంబంధిత 17,401 పింఛన్లు పంపిణీ జరుగుతుందన్నారు. బుధవారం ఉదయం నుండి పంపిణీ జరుగుతుందని, సిబ్బంది సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు.



# పల్నాడు జిల్లాలో వేగంగా స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ

**○ 81.86శాతం పూర్తయినట్లు అధికారులు వెల్లడి**

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్) :** ప్రభుత్వం ఆధునిక సాంకేతికతతో ప్రవేశపెట్టిన స్మార్ట్ రైస్ కార్డుల (స్మార్ట్ రేషన్ కార్డులు) పంపిణీ పల్నాడు జిల్లాలో వేగవంతంగా సాగుతోంది. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కార్డులు పంపిణీ చేశారు. తాజా నివేదిక ప్రకారం జిల్లా వ్యాప్తంగా మొత్తం 6,30,347 కార్డులలో 5,16,033 (81.86శాతం) పంపిణీ చేయబడ్డాయి. మిగిలిన 1,14,314 కార్డులు డిసెంబర్ 15 నాటికి చేరేలా అధికారులు వేగవంతం చేస్తున్నారు. ఈ కార్డులు క్యూఆర్ కోడ్ ఫీచర్తో పారదర్శకతను పెంచి, పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ (పిడిఎస్)లో మోసాలను అరికట్టడానికి సహాయపడతాయి.

రాష్ట్రవ్యాప్తంగా 1.45 కోట్ల స్మార్ట్ రేషన్ కార్డులు 4.42 కోట్ల ప్రయోజనకారులకు చేరాల్సి ఉంది. పల్నాడు జిల్లాలో ఈ పంపిణీ గ్రామ సచివాలయాలు (జిఎస్డబ్ల్యుఎస్), ఫెయిర్ ప్రైస్ షాపుల (ఎఫ్పిఎస్ డీలర్లు) ద్వారా జరుగుతోంది. తాజా డేటా ప్రకారం, జిఎస్డబ్ల్యుఎస్ ద్వారా 2,10,827 కార్డులు, ఎఫ్పిఎస్ డీలర్ల ద్వారా 3,05,206 కార్డులు పంపిణీ అయ్యాయి. ఈ కార్డులు భారతదేశంలో మొదటిసారిగా ఏపీ లో ప్రవేశపెట్టారు , ఇందులో రాష్ట్ర గుర్తింపు చిహ్నం, కుటుంబ వివరాలు, క్యూఆర్ కోడ్ మరియు టోల్-ఫ్రీ నంబర్ (1967) ఉన్నాయి. క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే రేషన్ తీసుకున్న వివరాలు తక్షణమే తెలుస్తాయి.

జిల్లా పౌరసరఫరాల అధికారులు "వృద్ధులు, వికలాంగులు, ఆరోగ్య సమస్యలున్నవారికి ఇంటి వద్దకే కార్డులు అందిస్తున్నాం. ఈ పంపిణీ ద్వారా పిడిఎస్లో పారదర్శకత పెరిగి, పేదలకు భద్రత కల్పించబడుతుంది. మిగిలిన కార్డులు త్వరలో చేరుతాయి" అని తెలిపారు.

క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే ఆ కార్డు నందు ఎంత మంది



కుటుంబ సభ్యులు ఉన్నది మరియు వారికి బియ్యం ఎన్ని కేజీలు, పంచదార, కందిపప్పు మొదలైన నిత్యావసర సరుకుల వివరాలు కూడా తెలుకోవచ్చు అని తెలిపారు. కార్డుల పంపిణీ దశలవారీగా సాగుతోంది, పల్నాడు సహా బాపట్ల, కడప జిల్లాలు ఇటీవల చేరాయి.

**డివిజన్ , మండలాల వారీగా తాజా వివరాలు ఇలా ఉన్నాయి:**

నరసరావుపేట డివిజన్ (మొత్తం 2,54,752 కార్డులు, 83.01శాతం పూర్తి) ఇందులో

బొల్లపల్లి మండలం 20,323 కార్డుల్లో, 16,498 కార్డులు (81.18శాతం) పంపిణీ.

చిలకలూరిపేట మండలంలో 44,180 కార్డుల్లో, 36,364 కార్డులు(82.31శాతం) పంపిణీ.

ఎడ్లపాడు మండలం లో 17,682 కార్డుల్లో, 14,508 కార్డులు(82.05శాతం) పంపిణీ.

ఈపూరు మండలం లో 14,899 కార్డుల్లో 12,324 కార్డులు(82.72శాతం) పంపిణీ. నాదెండ్ల మండలం లో 20,690 కార్డుల్లో, 17,481 కార్డులు(84.49శాతం) పంపిణీ.

నరసరావుపేట మండలంలో 55,918 కార్డుల్లో, 46,293 కార్డులు(82.79శాతం) పంపిణీ.

నూజెండ్ల మండలం లో 16,943 కార్డుల్లో, 15,266 కార్డులు (90.10శాతం) పంపిణీ చేశారు.

రొంపిచెర్ల మండలం లో 19,680 కార్డుల్లో, 15,438 కార్డులు (78.45శాతం) పంపిణీ,

సావల్యాపురంమండలం లో 11,862 కార్డుల్లో, 9,946 కార్డులు(83.85శాతం) పంపిణీ.

వినుకొండ మండలం లో 32,575 కార్డుల్లో, 27,349 కార్డులు(83.96శాతం) పంపిణీ.

సత్తెనపల్లి డివిజన్ (మొత్తం 1,78,156 కార్డులు ఉండగా 83.84శాతం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ పూర్తయింది ). అందులో మండలాలు వారీగా

అమరావతి మండలం లో 21,835 కార్డుల్లో, 19,362 కార్డులు(88.67శాతం) పంపిణీ చేశారు.

అచ్చంపేటలో 20,477 కార్డుల్లో, 17,436 కార్డులు (85.15శాతం) పంపిణీ.

బెల్లంకొండ లో 9,896 కార్డుల్లో, 7,674 కార్డులు (77.55శాతం) పంపిణీ.

క్రోసూరులో 19,703 కార్డుల్లో, 16,326 కార్డులు (82.86శాతం) పంపిణీ.

ముప్పళ్లలో 13,602 కార్డుల్లో, 11,771 (86.54శాతం) పంపిణీ.

నకరికల్లులో 20,416 కార్డుల్లో, 16,787 కార్డులు(82.22శాతం) పంపిణీ.

పెదకురపాడులో 16,415 కార్డుల్లో, 13,888 (84.61శాతం) పంపిణీ.

రాజుపాలెంలో 15,798 కార్డుల్లో, 12,628 కార్డులు (79.93శాతం) పంపిణీ.

సత్తెనపల్లిలో 40,014 కార్డుల్లో, 33,490 (83.70శాతం) పంపిణీ.

గురజాల డివిజన్ (మొత్తం 1,97,439 కార్డులు, 78.61శాతం పంపిణీ పూర్తి) మండలాల వారీగా

దాచేపల్లిలో 24,167 కార్డుల్లో, 19,063 (78.88శాతం) పంపిణీ.

దుర్గిలో 16,238 కార్డుల్లో, 13,407 (82.57శాతం) పంపిణీ.

గురజాలలో 20,758 కార్డుల్లో, 16,505 (79.51శాతం) పంపిణీ.

కారంపూడిలో 17,101 కార్డుల్లో, 13,662 (79.89శాతం) పంపిణీ.

మాచవరంలో 16,896 కార్డుల్లో, 14,292 కార్డులు(84.59శాతం) పంపిణీ.

మాచర్లలో 33,513 కార్డుల్లో, 23,749 కార్డులు(70.87శాతం) పంపిణీ.

పిడుగురాళ్ల లో 37,266 కార్డుల్లో, 29,035 (77.91శాతం) పంపిణీ.

రెంటచింతలలో 15,522 కార్డుల్లో, 13,003 (83.77శాతం) పంపిణీ.

వెల్దుర్తి లో 15,978 కార్డుల్లో, 12,488 (78.16శాతం) పంపిణీ.

నరసరావుపేట డివిజన్ అత్యధిక పురోగతి (83.01శాతం) చూపిస్తుండగా, గురజాల డివిజన్ 78.61శాతం తో కొంత వెనుకబడింది. మండలాల్లో నూజెండ్ల (90.10శాతం), అమరావతి (88.67శాతం), మాచవరం (84.59శాతం) లాంటివి ముందంజలో ఉన్నాయి. మాచర్ల (70.87శాతం), రొంపిచెర్ల (78.45శాతం) లాంటి మండలాల్లో పురోగతి తక్కువగా ఉంది, ఇక్కడ అధికారులు మరిన్ని చర్యలు తీసుకోవాల్సి ఉంది.

ప్రజలు ఈ కార్డుల పట్ల సానుకూలంగా స్పందిస్తున్నారు. నూజెండ్లలో ఒక వృద్ధురాలు మాట్లాడుతూ "ఇంటి వద్దకే కార్డు వచ్చింది. క్యూఆర్ కోడ్తో రేషన్ వివరాలు సులభంగా తెలుస్తాయి. ప్రభుత్వానికి కృతజ్ఞతలు" అన్నారు. అధికారులు ఎలాంటి ఆలస్య లేకుండా పని చేస్తున్నారని, మరిన్ని వివరాలకు సమీప సచివాలయాలు లేదా 1967 టోల్-ఫ్రీకు సంప్రదించాలని సూచించారు.

## జి.ఎస్.టి తగ్గింపుతో సామాన్యులకు ఊరట




**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్టు ఫైల్) :** జి.ఎస్.టి తగ్గింపుతో సామాన్యులకు ఊరట లభించిందని శాసన సభ్యులు టి. శ్రావణ్ కుమార్ అన్నారు. సూపర్ జిఎస్టి – సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా తుళ్లూరులో స్థానిక మండల అధికారులు, జిఎస్టి అధికారులు మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు పాల్గొన్నారు. జి.ఎస్.టి తగ్గింపుతో అన్ని వర్గాలకు గొప్ప ఊరట లభించిందని చెప్పారు. ప్రతి కుటుంబానికి కనీసం 2 వేల నుండి పది వేల రూపాయల వరకు ప్రతి నెల ఆదావుతుందన్నారు. నిత్యావసర వస్తువులు, ఆహారం, మందులు, విద్యా, స్టేషనరీ, బట్టలు, క్రీడా వస్తువులు, మహిళలు, పిల్లలు, రవాణా అంశాలకు సంబంధించి జిఎస్టి తగ్గింపు వల్ల ప్రయోజనం కలుగుతుందన్నారు. వ్యవసాయ, ఉద్యానవన, ఉపాధిహామీ కూలీలు, మత్స్యకారులు, ఆక్వా రైతులు, ట్రేడింగ్ ఎంఎస్ఎంఇలు, నేత, హస్త కళాకారులు, పేపరు – ఫ్యాకేజింగ్, సెలూన్లు, స్పా, యోగా కేంద్రాలు, జిమ్, టైక్స్ టైల్స్ రంగాల్లో పనిచేసే వారికి, మానవ వనరుల అభివృద్ధి, డిజిటల్ సాంకేతికకు సంబంధించిన విద్య, జీవితబీమా, ఆరోగ్య బీమా, ఎలక్ట్రానిక్స్, ఎంట్రప్రెన్యూర్ షిప్పు, ఇ–కామర్స్ అండ్ గిగ్ ఎకానమీ, కనస్ట్రక్షన్ మెటీరియల్, టూరిజం – హాస్పిటాలిటీ, టాన్సుపోర్టు, లాజిస్టిక్స్, బొమ్మలు, స్పోర్ట్సు గూడ్స్, రెన్యువల్ ఎనర్జి, ఆటోమొబైల్, మాన్యూఫ్యాక్చరింగ్ రంగాల్లో జి.ఎస్.టి తగ్గుదల ఉందన్నారు. జి.ఎస్.టి తగ్గింపుతో సామాన్య కుటుంబాలకు అత్యంత ప్రయోజనం కలుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం 4 స్లాబ్ లుగా ఉన్న జి.ఎస్.టిని రెండు స్లాబ్ లుగా తగ్గించిందని చెప్పారు. జి.ఎస్.టి తగ్గింపు వలన రాష్ట్ర ప్రభుత్వానికి ఎనిమిది వేల కోట్ల రూపాయలు ప్రతి ఏటా నష్టం వాటిల్లుతున్నప్పటికీ ప్రజల సంక్షేమం, అభివృద్ధి దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం దీన్ని బలపరుస్తుందన్నారు. చేనేత కళా రంగంలో ఉన్నవారికి ఇది అత్యంత ప్రయోజనకరంగా ఉందని వారికి కేవలం జీరో శాతంతో జి.ఎస్.టి ఉంటుందన్నారు. పుస్తకాలు, స్టేషనరీ, ఇన్సూరెన్స్, వ్యవసాయ పరికరాలు, ఆరోగ్య సంబంధిత సామాగ్రి, తదితర అనేక అశాలపై అతి తక్కువ జి.ఎస్.టి ఉందన్నారు. వాహనాలు ఎలక్ట్రానిక్ గూడ్స్ పైన ధరలు తగ్గడం జరిగిందని చెప్పారు. ప్రతి కుటుంబానికి నెలకు 2 వేల నుండి 10 వేల రూపాయల వరకు ఆదా అవుతుందన్నారు.

దుకాణాలకు స్వయంగా వెళ్లి దుకాణదారులతో ముఖాముఖి మాట్లాడారు. జిఎస్టి తగ్గింపు వలన ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. దుకాణాలలో బోర్డులు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం చేసిన తగ్గింపును ప్రజలకు వివరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జి.ఎస్.టి అధికారులు, స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆనంద్ కుమార్‌కు సన్మానం .



**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్) :** గుంటూరు జిల్లా పోలీసు కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో పోలీసు అధికారులు ఆయనను సత్కరించారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) రమణ మూర్తి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఆనంద్ కుమార్ 1987లో ఉమ్మడి గుంటూరు పోలీస్ విభాగంలో కానిస్టేబుల్‌గా చేరి, కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్, ఏఎస్సై, ఎస్సై హోదాల్లో సుమారు 38 సంవత్సరాలు ప్రజాసేవల్లో కొనసాగారు. శాంతి భద్రతల పరిరక్షణలో ఆయన చేసిన కృషిని గుర్తిస్తూ దుశ్శాలువ కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు.

ఈ సందర్భంగా అదనపు ఎస్పీ రమణమూర్తి శుభాకాంక్షలు తెలుపుతూ, ఆనంద్ కుమార్ భవిష్యత్తులో కుటుంబంతో సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆర్ఐలు శ్రీహరి రెడ్డి, సురేష్, శ్రీనివాసరావు, శివరామకృష్ణ పాల్గొన్నారు.

## మహిళలకు వరం ఉజ్వల యోజన



**కాకుమాను, (జర్నలిస్ట్ ఫైల్):** నిరుపేద మహిళల వంటింటి కష్టాలు తీర్చేందుకు ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం ను ప్రవేశపెట్టారని ఈ పథకం మహిళలకు వరం లాంటిదని బీజేపీ మహిళా నాయకురాలు మండవ ఆదిలక్ష్మి తెలిపారు. ఉజ్వల యోజన 3.0 పథకానికి సంబంధించి కాకుమాను మండలంలో అర్హులైన లబ్ధిదారులకు నూతన గ్యాస్ కనెక్షన్ లు అందించేందుకు మహిళల తో స్థానిక కాకుమాను పూర్ణ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ నందు లబ్ధిదారుల చే దరఖాస్తులను బీజేపీ మహిళా నాయకురాలు మండవ ఆదిలక్ష్మి నిర్వాహకులకు అందించారు. ఈ సందర్భంగా ఆదిలక్ష్మి మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం తొలి నుండి పేద ప్రజల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తుందని అందులో భాగంగానే పేద మహిళలు వంటింటి కష్టాలు తీర్చేందుకు ఉజ్వల యోజన పథకం ను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం లో భాగంగా ఇప్పటికే అనేక మంది మహిళలు లబ్ధి పొందరాన్నారు. ఈ ఏడాది ఆర్థిక సంవత్సరం లో కూడా మరింత మందికి ఉచితం గా గ్యాస్ కనెక్షన్ లు ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం పథకాన్ని అమలు చేస్తుందన్నారు. కాకుమాను మండలంలో అర్హత ఉన్న మహిళలు సంబంధిత దృవీకరణ పత్రాలు, ఫోటో లతో సమీప గ్యాస్ ఏజెన్సీ నందు దరఖాస్తులను అందించాలని సూచించారు. ఈ సందర్భంగా పలు గ్రామాలకు సంబంధించిన అర్హుల దరఖాస్తులను నిర్వాహకులకు అందజేసి ఆన్లైన్ చేయించినారు. ఈ కార్యక్రమం లో పర్చూరు జరీనా, గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 4న "ఆటో డ్రైవర్ల సేవలో "పథకానికి శ్రీకారం

- సన్నాహాలు చేస్తున్న ప్రభుత్వం
- పారదర్శకంగా అమలు చేసేందుకు ఏర్పాట్లు



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్. ఫైల్) :** ఆంధ్రప్రదేశ్‌లో ఉమ్మడి కూటమి ప్రభుత్వం అక్టోబర్ 4న "ఆటో డ్రైవర్ల సేవలో" అనే కొత్త పథకాన్ని ప్రారంభించనుంది. గత వైసీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'వాహన మిత్ర' పథకాన్ని పేరు మార్చి, ఈ కొత్త పేరుతోనే కొనసాగించనుంది. ఈ పథకం ద్వారా ఆటో, క్యాబ్, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు సంవత్సరానికి రూ.15,000 ఆర్థిక సహాయం డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డిబిటీ) పద్ధతితో ఒకేసారి జమ చేయబడుతుంది. రాష్ట్రవ్యాప్తంగా 2.90 లక్షల మంది లబ్ధిదారులకు ఈ సహాయం అందనున్నట్లు ఇటీవల ఏపీ శాసనసభ సమావేశాల్లో క్యాబినెట్ తీర్మానించింది. ఈ పథకానికి ఏటా రూ.435 కోట్లు ఖర్చు అవుతుందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

ఈ పథకం ఆటో, క్యాబ్ డ్రైవర్లకు వాహన నిర్వహణ, బీమా, ఫిట్‌నెస్ సర్టిఫికెట్ వంటి ఖర్చులకు ఉపశమనం కల్పిస్తుంది. గత వైసీపీ ప్రభుత్వం కాలంలో రూ.10,000 నుంచి రూ.12,000 వరకు సహాయం అందించగా, కొత్త ప్రభుత్వం దీన్ని రూ.15,000కి పెంచింది. "ఇది మా మ్యానిఫెస్టో వాగ్దానాల్లో భాగం. పేదల సేవకు నా జీవితాన్ని అర్పించుకుంటాను" అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శాసనసభలో ప్రసంగిస్తూ చెప్పారు. పథకం ప్రారంభానికి ముందుగానే సెప్టెంబర్ 17 నుంచి 19 వం–కు దరఖాస్తులు స్వీకరించబడ్డాయి. లబ్ధిదారుల జాబితా సెప్టెంబర్ 24న జీఎస్‌డబ్ల్యూఎస్ (గ్రామ సేవలర వార్డ్ సేవలర్ వెల్ఫేర్ స్కీమ్) పోర్టల్‌లో ప్రచురించబడింది. దరఖాస్తుదారులు తమ ఆధార్ నంబర్‌తో వెబ్‌సైట్‌లో స్థితిని తనిఖీ చేసుకోవచ్చు

ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 2,90,234 మంది ఆటో, క్యాబ్, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లు ఈ పథకానికి అర్హులు. వీరిలో ఎక్కువ మంది తక్కువ ఆదాయ వర్గాలకు చెందినవారు. రాష్ట్ర ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ డేటా ప్రకారం 2025 నాటికి రిజిస్టర్డ్ ప్యాసింజర్ వెహికల్స్ (ఆటో, టాక్సీలు) సంఖ్య 3.5 లక్షలకు పైగా ఉంది. గత ఏడాది కోవిడ్ తర్వాత ఇది 15శాతం పెరిగింది. మహిళలు, షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ ట్రైబ్స్ (ఎస్టీ), బ్యాక్‌వర్డ్ క్లాసెస్ (బీసీ) నుంచి వచ్చే డ్రైవర్లు లబ్ధిదారుల్లో 60శాతం కు పైగా ఉన్నారు. పథకం ద్వారా రూ.435 కోట్లు డిబిటీ ద్వారా ప్రత్యక్షంగా ఖాతాల్లోకి వెళ్తాయి, ఇది స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం ఇస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2,90,234 మంది కి రూ.435 కోట్లు ఖర్చవుతుంది. ఇందులో ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలు 1,74,140 మంది (60శాతం) ఉన్నారు. వీళ్ళకి రూ.261 కోట్లు ఖర్చవుతుంది. మహిళలు 1,00,000 మంది (35శాతం) ఉన్నారు. వీళ్ళకి రూ.150 కోట్లు ఖర్చవుతుంది.

ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని డ్రైవర్లకు మాత్రమే కాకుండా, పల్నాడు లాంటి గ్రామీణ జిల్లాల్లో ఆర్థిక స్థిరత్వం వస్తుందని నిపుణులు అంచనా ఉంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ పథకాన్ని "సూపర్ సిక్స్" కార్యక్రమాల్లో భాగంగా ప్రకటించారు, ఇది కూటమి ప్రభుత్వం వాగ్దానాల అమలిలో మరో మైలురాయిగా నిలిచింది.

# ఎల్ పి జి వంటగ్యాస్‌కూ పోర్టబిలిటీ..!

- వినియోగదారులకు కలగనున్న ప్రయోజనం
- వంట గ్యాస్ కంపెనీలను కూడా మార్చుకునే అవకాశం
- గ్యాస్ డీలర్ల వల్ల వచ్చే ఇబ్బందులకు చెక్
- అతి త్వరలో శ్రీకారం చుట్టేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్)** రాష్ట్రంలో ఎల్పిజి వంట గ్యాస్ కు పోర్టబిలిటీ పెట్టేందుకు పౌరసరఫరాల శాఖ శ్రీకారం చుట్టబోతోంది. ఈ విషయమై ఇప్పటికే కేంద్ర పెద్దలతో మాట్లాడుతున్నారు. దీనివల్ల వినియోగదారులకు బహుళ ప్రయోజనం దక్కుతుంది.

వంటగ్యాస్ సిలిండర్ (ఎల్‌పీజీ) సరఫరా చేస్తున్న కంపెనీ/ఏజెన్సీ సేవలపై అసంతృప్తిగా ఉన్నారా.. అయితే వీటిని మార్చుకునే వీలు కల్పించేలా ప్లాన్ చేస్తున్నారు. ఒక కంపెనీ సిమ్‌కార్డు తీసుకున్నా, ఆ మొబైల్ నెట్‌వర్క్ సరిగా అందుబాటులో లేకపోతే.. నంబరు కొనసాగిస్తూనే, నెట్‌వర్క్ కంపెనీని మార్చుకునే సౌలభ్యం (మొబైల్ నంబర్ పోర్టబిలిటీ) ఇప్పటికే వినియోగదారులకు అందుబాటులో ఉంది. ఇదే తరహాలో వంటగ్యాస్ కంపెనీని కూడా మార్చుకునే వీలును వినియోగదార్లకు కల్పించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ప్రస్తుతం కొన్ని ప్రాంతాల్లో స్థానిక గ్యాస్ డీలర్ వల్ల అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నా, పరిమిత ప్రత్యామ్నాయాలు మాత్రమే వినియోగదారులకు ఉంటున్నట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలోనే ఇంధన నియంత్రణ సంస్థ పీఎన్‌జీఆర్‌బీ (పెట్రోలియం అండ్ నాచురల్ గ్యాస్ రెగ్యులేటరీ బోర్డ్) ప్రజలు, పంపిణీదార్లు, సామాజిక సంస్థల నుంచి సూచనలు, సలహాలు ఆహ్వానిస్తోంది. గ్యాస్ సిలిండర్ ధర ఏ కంపెనీది అయినా ఒకటే కనుక, తమకు అనువైన డీలర్/కంపెనీని ఎంచుకునే స్వేచ్ఛ వినియోగదారులకు కల్పించాలన్నదే ఉద్దేశం

డీలర్‌ను మార్చుకునేందుకు 2013లో అనుమతులు: ఎల్‌పీజీ పోర్టబిలిటీ ప్రక్రియను 2013 అక్టోబరులో ప్రయోగాత్మకంగా 13 రాష్ట్రాల్లోని 24 జిల్లాల్లో చేపట్టారు. 2014 జనవరిలో దీన్ని దేశవ్యాప్తంగా 480 జిల్లాలకు విస్తరించారు. అయితే అప్పుడు ఒక కంపెనీ పరిధిలో డీలర్‌ను మాత్రమే మార్చుకునేందుకు అనుమతించారు. అంటే ఇండియన్ ఆయిల్ నుంచి ఇండేన్ గ్యాస్ సేవలు పొందుతున్న వారు, తమ డీలర్‌ను మాత్రమే మార్చుకోగలరు కానీ, భారత్ పెట్రోలియంకు చెందిన భారత్ గ్యాస్/హిందుస్థాన్ పెట్రోలియంకు చెందిన హెచ్‌పీ గ్యాస్‌కు మారే వీలు కల్పించలేదు. ఏ కంపెనీ గ్యాస్ సిలిండర్‌ను అదే కంపెనీకి రీఫిల్లింగ్ కోసం ఇవ్వాల్సి ఉండటం ఇందుకు నేపథ్యం. కంపెనీని మార్చుకునే సౌలభ్యమూ వినియోగదారులకు ఇవ్వాలన్నది తాజా ప్రతిపాదన.

## గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్యవేదిక

**విజయవాడ (జర్నలిస్టు ఫైల్) :** గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్యవేదిక ఏపీ విడబ్ల్యూఎస్ ఈ జేఏసి రాష్ట్ర కమిటీ కీలక ప్రకటన విడుదల చేసింది. సామాజిక పింఛన్ పంపిణీలో ఎటువంటి ఆలస్యం లేకుండా ప్రతి ఉద్యోగి ఉదయం 7 గంటల నుంచి లబ్ధిదారుల ఇంటివద్దకు చేరుకుని పింఛన్ అందించాలని సూచించింది.

పింఛన్ పంపిణీ సక్రమంగా జరగడం ద్వారా ఉద్యోగుల సమస్యల పరిష్కార పోరాటం మరింత బలంగా ముందుకు సాగుతుంది. అలాగే, లబ్ధిదారులకు అసౌకర్యం రాకుండా చూసుకోవడం, ఉద్యోగులపై కొత్త సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవడం అత్యవసరం అని కమిటీ పేర్కొంది: సమస్యల పరిష్కారానికి మొదటి నుండి స్థిర సంకల్పంతో ముందడుగు వేస్తున్న ఐక్యవేదిక, ఉద్యోగులు తమ కర్తవ్యాన్ని కట్టుబడి నిర్వర్తిస్తూ లబ్ధిదారుల ఇంటివద్ద పింఛన్ అందించాలన్న విషయాన్ని మళ్లీ గుర్తు చేసింది.

## పేలుడు ఘటన తీవ్ర విషాదం

**టెక్కలి (జర్నలిస్ట్ ఫైల్):** కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం విలస దగ్గర కిరాణా దుకాణంలో జరిగిన పేలుడు ఘటనపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో దంపతులు శ్రీనివాసరావు (50), సీత (48) మృతి చెందడం పట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ధైర్యం నింపుతూ ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

ఈ ప్రమాదంలో తీవ్రగాయాలు పొందిన యువకుడుకి మెరుగైన వైద్యం అందేలా అధికారులను ఆదేశించారు. అతను త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇలాంటి విషాదకర ఘటనలు మరలా జరగకుండా ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా ఇళ్లలో మరియు దుకాణాల్లో పేలుడు పదార్థాలు లేదా ప్రమాదకర వస్తువులను నిల్వచేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు.

## అంతర్వేదిలో అసలు ఏం జరగబోతుంది..?



**అంతర్వేది (జర్నలిస్టు ఫైల్) :** ఉవ్వెత్తున ఎగసి పడే అలలు, పర్యాటకులతో సందడిగా ఉండే సంద్రం వద్ద భయానక వాతావరణం నెలకొంది. సముద్రం అరకిలోమీటర్ వెనక్కి వెళ్లడంతో.. తీరంలో అడుగు పెడితే కాలు మోకాలి లోతు జిగట మట్టిలో కూరుకుపోతోంది. అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలంలోని అంతర్వేది పేరు వినగానే.. శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంతో పాటు.. అక్కడున్న సముద్రం కూడా గుర్తొస్తుంది. సముద్రంలో గోదావరి వశిష్ఠ నది కలిసే పుణ్య ప్రదేశం అంతర్వేది. అందుకే పుణ్యక్షేత్రంగా, పిక్నిక్ స్పాట్ గా ప్రసిద్ధి చెందింది.

కానీ.. అంతర్వేది తీరంలో సముద్రం 500 మీటర్లు (అరకిలోమీటర్ ) వెనక్కి వెళ్లింది. సాధారణంగా అమావాస్య, పౌర్ణమి తిథులలో సముద్రం ఆటుపోట్లకు గురవుతుందంటుంటారు. కానీ.. ఆ తిథులు సమీపంలో లేకపోయినా సముద్రం వెనక్కి వెళ్లిపోవడంతో ఏదో ప్రమాదం రాబోతుందంటూ గ్రామస్తులు భయాందోళనలకు గురయ్యారు. తీరంలో అడుగుపెడితే మోకాలి లోతు ఒండ్రుమట్టిలోకి కూరుకుపోతుందని తెలిపారు. సముద్రం ఇలా వెనక్కి వెళ్తే.. సునామీ వచ్చే అవకాశం ఉందన్న ప్రచారం ఊపందుకోవడంతో వారి భయం మరింత రెట్టింపయింది. ఒక్కో సందర్భంలో లో టైడ్ వల్ల కూడా సముద్రం వెనక్కి వెళ్లవచ్చని నిపుణులు చెప్తున్నారు. ఇది సుమారు 5 కిలోమీటర్ల వరకూ ఉండొచ్చంటున్నారు. మాన్సూన్ సీజన్ లో సముద్రం ఇలా వెనక్కి వెళ్లడం సహజమేనని, ఖచ్చితంగా సునామీ వస్తుందని చెప్పలేమన్నారు.

# జీఎస్టీ తగ్గింపు వల్ల మత్స్యకారులకు ప్రయోజనం



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్టు ఫైల్)** సూపర్ జిఎస్టి – సూపర్ సేవింగ్స్ పై మత్స్య శాఖ ఆధ్వర్యంలో మత్స్య రంగంలో ఉన్నవారికి మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి పి.ఎన్.కిరణ్ కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. జిల్లా మత్స్య శాఖ అధికారి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జిఎస్టిని నాలుగు స్లాబ్ ల నుండి రెండు స్లాబులకు తగ్గించడం జరిగిందన్నారు. దీనితో సామాన్య ప్రజలకి ఊరట లభించిందని, వ్యవసాయ రంగానికి ప్రోత్సాహం అందిందన్నారు. వ్యవసాయ రంగంపై ఆధారపడి ఉన్న పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమం కోసం "రైతుకి చేయూత దేశ ప్రగతికి బాట" గా నిలుస్తుందని చెప్పారు. జీఎస్టీ తగ్గుదలతో మత్స్య రంగానికి గొప్ప ఊరట లభించిందని అన్నారు. 12, 18 శాతం ఉన్న జీఎస్టీ 5 శాతంకు తగ్గిందని, తద్వారా పెట్టుబడి వ్యయం తగ్గుతుందని పేర్కొన్నారు. పెట్టుబడి వ్యయం తగ్గుదలతో ప్రపంచ విపణిలో తమ ఉత్పత్తులు పోటీ పడే అవకాశాలు పెరుగుతాయని, విలువ ఆధారిత ఉత్పాదకాలు చేపట్టవచ్చని అన్నారు. ఆక్వా రంగంలో సుస్థిరత సాధించుటకు మంచి అవకాశం ఉందని తెలిపారు. శుద్ధి చేసిన, ప్రిజర్వ్ చేసిన ఉత్పాదకాలకు కూడా జిఎస్టి తగ్గుదల వర్తిస్తుందన్నారు. రైతు ఆదాయం పెరుగుటకు దోహదం చేస్తుందని అన్నారు. సముద్ర ఉత్పాదకాలకు మరింత చేయూత. ఇస్తుందని చెప్పారు.

చేప నూనెలు 12 నుండి 5 శాతంకు

ఆక్వాకల్చర్ కు అవసరమైన వస్తువులపై 12, 18 శాతం నుండి 5 శాతంకు

లి చేపల వేట పరికరాలపై 12 నుండి 5 శాతంకుచెరువులలో ఉపయోగించ. రసాయనాలు 12, 18 శాతం నుండి 5 శాతంకు

కంపోస్టింగ్ యంత్రాలు 12 నుండి 5 శాతంకు

లిఆహార శుద్ధిలో జాబ్ వర్క్ సేవలను 12 నుండి 5 శాతంకు తగ్గిందని చెప్పారు.

దేశ మత్స్య, ఆక్వాకల్చర్ రంగ ఆహారం, పోషక భద్రత, రైతు ఆదాయాలు, గ్రామీణ జీవనోపాధి, ఎగుమతులకు గణనీయంగా దోహదపడుతుందని కిరణ్ కుమార్ వివరించారు. ఈ సంస్కరణల వలన చేపల రైతులు, ఆక్వాకల్చరిస్టులు, చిన్న తరహా మత్స్యకారులు, మహిళా స్వయం సహాయక బృందాలు, సహకార సంఘాలకు ప్రత్యక్షంగా లబ్ధి చేకూరుతుందని, వారి ఆర్థిక అభివృద్ధికి దోహదం కలుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారులు, మత్స్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్సీల్లో యధావిధిగా రోగులకు వైద్యుల సేవలు

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సామాజిక, ప్రాంతీయ, జిల్లా (డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్), బోధనాసుపత్రుల్లో (డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్) పనిచేసే ఎంబీబీఎస్ వైద్యులు మంగళవారం నుంచి రోగులకు సేవలు అందిస్తున్నారు. పీహెచ్ ల్లో పనిచేసే వైద్యులు పీజీ ఇన్–సర్వీస్ కోటా వ్యవహారంలో ఆందోళనలు చేస్తున్నందున రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టింది. బోధనాసుపత్రుల్లో పీజీ విద్యార్థులు, సీనియర్ రెసిడెంట్లు, ఎంబీబీఎస్ ట్యూటర్లు 1,014 మంది ఉన్నారు. సామాజిక, ప్రాంతీయ, జిల్లా ఆసుపత్రుల్లో పనిచేసే వారిలో ఎంబీబీఎస్ వైద్యులు 1,017 మంది ఉన్నారు. వీరిలో ఎంపికచేసిన వారు మంగళవారం పీహెచ్సీలకు వెళ్లి రోగులకు చికిత్స అందించారు. సీహెచ్ ఓ లు హెల్త్ అండ్ వెల్నెస్ కేంద్రాల పరిధిలోనే ఉండాలని వైద్య ఆరోగ్య శాఖ ఉత్తర్వులిచ్చింది. మరోవైపు పీహెచ వైద్యుల్లో సుమారు 300 మంది విధులకు హాజరైనట్లు 'ఎఫ్ఆర్ఎస్' వేశారు.

# రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం 13 తీర్మానాలకు ఆమోదం



**బ్రహ్మంగారిమఠం (కడప జిల్లా) జర్నలిస్ట్ ఫైల్** రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సర్వసభ్య సమావేశం వైఎస్ఆర్ కడప జిల్లాలోని బ్రహ్మంగారిమఠంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి అన్ని జిల్లాల నుంచి రాష్ట్ర విశ్వబ్రాహ్మణ నాయకులు, సంఘీయులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సమావేశాన్ని విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పావులూరి హనుమంతరావు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా తెలంగాణ అడిషనల్ పోలీస్ కమిషనర్ కె.కిరణ్‌కుమార్, ఏపీ విశ్వబ్రాహ్మణ అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ, హైదరాబాద్ అడిషనల్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ ఇ.వెంకటాచారి, హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ వైద్య నిపుణులు నాగార్జున, ప్రముఖ వ్యాపార వేత్త తుంపాల వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సమావేశంలో విశ్వబ్రాహ్మణ సంఘం లీగల్ సెల్ చైర్మన్ పేరుసోముల గురుప్రసాద్ ఆచారి, విశ్వబ్రాహ్మణ సంఘం గౌరవాధ్యక్షులు జవ్వాది కూర్మాచార్యులు, విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి దువ్వూరి నరసింహాచారి, విశ్వబ్రాహ్మణ సంఘం క్రమశిక్షణ కమిటీ చైర్మన్ దార్ల పాపయ్య ఆచారి, రాష్ట్ర అధికార ప్రతినిధి వినుకొండ సుబ్బారావు, విశ్వబ్రాహ్మణ మహిళా సంఘం అధ్యక్షురాలు అంగలకుదిటి సుశీల, మహిళా సంఘం గౌరవ అధ్యక్షురాలు తాళభద్ర వాసవి, మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి లక్కోజు సుజాత, విశ్వబ్రాహ్మణ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్లు శ్రీనివాస ఆచారి, దశరథ ఆచారి, రంగాచారి, అప్పలస్వామి, శేషగిరి రావు, కోడూరు శేషబ్రహ్మ ఆచారి, చిలకపాటి మధుబాబు, మోడపల్లె నాగు, రామకృష్ణ ఆచారి, తిరువల్లూరు పద్మావతి, తాళాబత్తుల సాయి, తునికిపాటి శివ, వసంతవాడ ఫణీంద్ర కుమార్, ఎం.వీరాచారి, విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్రస్థాయి, రాష్ట్రంలోని అన్ని జిల్లాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 13 తీర్మానాలను సంఘం నాయకులు, సంఘీయులు ఏకగ్రీవంగా ఆమోదించారు. వాటి వివరాలు ఇలా ఉన్నాయి.

2018 సెప్టెంబర్ 30న వైఎస్ఆర్ కడప జిల్లాలోని బ్రహ్మంగారిమఠంలో విశ్వబ్రాహ్మణ సమైక్య శంఖారావం 60 వేల మందితో పెద్ద ఎత్తున నిర్వహించిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి ప్రతి ఏడాది సమైక్య శంఖారావం స్ఫూర్తి దినోత్సవం రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం పిలుపుతో.. స్థానికంగా అన్ని ప్రాంతాల్లో నాయకులు, సంఘీయులు ఘనంగా నిర్వహిస్తున్న విషయం విదితమే.




## జీవిమాల్ అధ్వర్యంలో
# విద్యార్ధులకు నైపుణ్యం పై శిక్షణ

**నందిగామ, సెప్టెంబరు 30 (జర్నలిస్ట్ ఫైల్)**

విద్యార్ధి దశ నుండే అన్ని అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని,వీటితో పాటు మార్కెటింగ్ రంగంపై అవగాహన అలవర్చుకోవాలని,నేటి సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందిదని విద్యార్థులు నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని జీవీ మాల్ మేనేజర్ జి.కిషోర్ పేర్కొన్నారు. దసరా సెలవుల సందర్భంగా ఓకేషనల్ ఎ డ్యుకేషన్ లో భాగంగా నందిగామ జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులకు రిటైల్ ట్రేడ్ తదితర విభాగాల్లో స్కూల్ ప్రదానోపాధ్యాయురాలు,అధ్యాపకులు మరియు జీవి మాల్ మేనేజర్ సహకారంతో స్దానిక జివిమాల్ లో విద్యార్ధులకు స్కిల్ డెవ లప్మెంట్ కు సంబంధించిన అంశాల్లో శిక్షణ అదించారు.ఈ సందర్భంగా జీవీ మాల్ మేనేజర్ జి.కిషోర్ మాట్లాడుతూ విద్యార్ధులు ఎంత పెద్ద చదువులు చది వినా వారికి ఉన్న నైపుణ్యంతోనే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని,వాటిని దృష్టిలో ఉంచుకోని జీవీ మాల్ యాజమాన్యం అధ్వర్యంలో విద్యార్ధులకు స్కిల్ డెవ లప్మెంట్ పై అవగాహ కల్పించేందుకు కృషి చేస్తుందని వివరించారు. షోరూంలో మార్కెటింగ్ ఎ ఏవిధంగా చేయాలి,కస్టమర్లతో ఎలా మాట్లాడాలి, బిల్లింగ్ చేసే టప్పుడు ఏ విధంగా వ్యవహారించాలో తెలియజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్ఎం పి.విజయలక్ష్మీ, ఓకేషనల్ ట్రైనర్ డి.నాగేశ్వరరావు జీవి మాల్ ఉద్యోగులు ,విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

# చదువుల తల్లిగా అమ్మ దర్శనం





**విజయవాడ పశ్చిమ, సెప్టెంబరు 30 (జర్నలిస్ట్ ఫైల్)**

కెబిఎన్ కళాశాలలోని శ్రీ దాసాంజనేయస్వామి వారి దేవస్థానంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి మహోత్సవాల్లో సోమవారం అమ్మవారిని సరస్వతీ స్వరూపంలో అలంకరించారు. సామూహికంగా విద్యార్థుల చేత సరస్వతీ పూజ చేయించి, సరస్వతీ సూక్త పారాయణ చేసారు. తొలుత శ్రీ రుద్ర యాగ సహిత అష్టోత్తర శత చండీయాగం నిర్వహించారు. సామూహికంగా నిర్వహించిన కుంకుమార్చనలో 150 మంది ముత్తయిదువులు పాల్గొన్నారు. హిందూ హై స్కూల్స్ కమిటీ గోపిశెట్టి మల్లయ్య, ట్రెజరర్ బాబా విజయ్ కుమార్, కెబిఎన్ కాలేజీ కార్యదర్శి టి.శ్రీనివాసు పాల్గొన్నారు. వేదపండితులు గరిమెళ్ళ శరవణ దీక్షితులు, ప్రధానార్చకులు సాయికృష్ణ శర్మ వైదిక కార్యక్రమాలు నిర్వహించారు.

## సరస్వతి అమ్మవారిగా
# భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ వాసవి మాత
### శ్రీ వాసవి క్షేత్రానికి పోటెత్తిన భక్తులు

**పెడన, సెప్టెంబరు 30 (జర్నలిస్ట్ ఫైల్)**



కృష్ణాజిల్లా, పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వాసవి క్షేత్రము నందు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్నా పర్య వేక్షణలో శ్రీదేవి శరన్నవరాత్ర దసరా మహొాత్స వములు అత్యంత భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. 8వరోజు భక్తులకు శ్రీ సరస్వతి అమ్మవారి అలంకారములో దర్శనమిచ్చిన ఆర్యవైశు ్యల ఆరాధ్య దైవం శ్రీ వాసవి మాత. పెడన పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగ కుమారి ప్రసాద్ కుటుంబ సభ్యులు వాసవి మాతను దర్శించుకున్నారు. ఈ సందర్భం గా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్నా మున్సిపల్ చైర్ పర్సన్ కుటుంబ సభ్యులను దుశ్యాలువాతో సత్కరించి అమ్మవారు జాకెట్టు పసుపు కుంకుమలను తీర్థ ప్రసాదములను అందజేశారు. ఈరోజు ఉభయ దాతులైన పెడన పట్టణ వర్తక వాణిజ్య మండలి అధ్యక్షులు బొలిశెట్టి బాలరాజు విమల తమ్మన వెంకటేశ్వరరావు పుష్పవల్లి కొల్లిపర పాండు సుధారాణి దంపతులచే ఉదయం తీర్థపు బిందె ఊరేగింపు గణపతి పూజ శివపార్వతులకు అభిషేకం శ్రీ వాసవి మాత ఉత్సవిగ్రహానికి అభిషేకములు శ్రీ సరస్వ తి హెూమం తదితర పూజా కార్యక్రమాలను వాసవి క్షేత్రం ఆలయ ప్రధాన అర్చకులు స్వర్ణ సాయిబాబు నేతృత్వంలో కోట సతీష్ శర్మ శాస్త్రోక్తంగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా నిర్వహించిన సామూహిక కుంకుమ పూజ కార్యక్రమంలో 120 మంది మహిళా భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి కెసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన కార్యవర్గ సభ్యులు మహి ళా భక్తులు లలిత పారాయణ అత్యంత భక్తిశ్రద్ధలతో చదివారు. ఈ సందర్భంగా శ్రీ వాసవి క్షేత్రము నందు నిర్వహించిన సామూహిక సరస్వతీ పూజలలో 800 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని అత్యంత భక్తిశ్రద్ధలతో సరస్వతీ పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు కొల్లిపర పూర్ణ ప్రదీప్ గుప్తా కుటుంబ సభ్యులు స్వీట్ బూందీ ప్రసాదాన్ని జల్లూరి కోటేశ్వరరావు కుటుంబ సభ్యులు నోట్ బుక్స్, పెన్నులు విద్యార్థినీ, విద్యార్థులకు అందజేశారు అందజేశారు. పెడన పట్టణ పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ వాసవి మాతను దర్శించుకున్న భక్తులకు ఉభయ దాతలు బొలిశెట్టి బాలరాజు తమ్మన వెంకటేశ్వరరావు కొల్లిపర పాండు కుటుంబ సభ్యులు తీర్థ ప్రసాదాలు అందజే శారు. ఈ కార్యక్రమంలో పెడన మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దేసు శ్రీనివాస్ ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు కొల్లిపర నరసింహారావు ఆర్గనైజింగ్ కార్యదర్శి కొల్లూరి రాజా కార్యదర్శి జవాజి నాగు ఆర్థిక సలహాదారులు సమయమంతులు ముత్యాలరావు ఉత్సవాల కమిటీ కన్వీనర్ కొల్లూరి రాధాకృష్ణగుప్తా కార్యవర్గ సభ్యులు జల్లూరి సత్యనారాయణ బోదినపల్లి శ్యాంప్రసాద్ సభ్యులు భవిరిశెట్టి నాగేశ్వరరావు ఉదయగిరి గోపాల్ శ్రీ వాసవి మహిళా మండలి అధ్యక్షురాలు తమ్మన లక్ష్మి తాయారు కెసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన అధ్యక్షురాలు కొమ్మూరి విజయదుర్గ తదితరులు పాల్గొన్నారు.

# పచ్చదనం పెంపొందించేందుకు కృషి చేస్తాం

- వాతావరణంలో క్లౌడ్ బరస్ట్ లాంటి మార్పులను పచ్చదనంతో అరికట్టవచ్చు
- పచ్చదనం, పరిశుభ్రతపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి
- ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటీఫికేషన్ కార్పొరేషన్ చైర్ పర్సన్ ఎమ్. సుగుణమ్మ



**విజయవాడ, సెప్టెంబరు 30 (జర్నలిస్ట్ ఫైల్)**

ప్రజల బాగస్వామ్యంతో రాష్ట్రంలో పచ్చదనం పెంపొందించేందుకు కృషి చేయనున్నట్లు గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్ పర్సన్ ఎమ్. సుగుణమ్మ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటీఫికేషన్ కార్పొరేషన్ నూతన డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్య కమం నగరంలోని మురళీ ఫార్చ్యూన్ హోటల్ లో సోమ వారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైన ఆ సంస్థ చైర్ పర్సన్ ఎమ్. సుగుణ మ్మ మాట్లాడుతూ వాతావరణంలో సంభవిస్తున్న అకాల మా ర్పులను సరిచేయాలంటే రాష్ట్రంలో పచ్చదనం పెంపొం దించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉంద న్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్, గ్రీనింగ్ అండ్ బ్యూటి ఫికేషన్ కార్పొరేషన్ లు రెండూ కవలల పిల్లలుగా రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తాయని పేర్కొన్నారు. రాష్ట్రం కోసం ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కే. పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లు అహర్నిశలు పనిచేస్తున్నా రన్నారని, వారు కల్పించిన అవకాశాలను అందిపుచ ్చుకుని డైరెక్టర్లందరూ రాష్ట్రంలో పచ్చదనం పెంచేందుకు తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలం దరి భాగస్వామ్యంతో రాష్ట్రంలో పచ్చదనం పెంపొం దిం చాలని, అప్పుడే వాతావరణంలో సంభవించే అసా ధారణ మార్పులను అరికట్టవచ్చున్నారు. రాష్ట్రాన్ని హరితాంధ్రప్రదేశ్ మార్చేందుకు డైరెక్టర్లందరూ సమన్వ యంతో పనిచేసి ముఖ్యమంత్రి తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టాలని పేర్కొన్నారు. ప్రపంచ స్థాయి నగరంగా అమరావతి రాజధానిని అభివృద్ధి చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. స్వచ్ఛమైన గాలి పీల్చుకునే విధంగా గ్రీన్ కవర్ ను పెంచుతామన్నారు. రాష్ట్రంలోని అన్ని పట్టణ స్థానిక సంస్థలలో ఉన్న ఖాళీ భూముల్లో ఉద్యానవనాలు ఏర్పాటుకు ప్రణాళిక కోసం ఈ కార్పొరేషన్ ను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. వాతావరణంలో క్లౌడ్ బరస్ట్ లాంటి అకాల మార్పుల వల్ల కురుస్తున్న వర్షాలను పచ్చదనంతో అరికట్టవచ్చు అని అన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మాట్లాడుతూ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చెత్త తొలగించిన ప్రాంతంలో ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ పచ్చదనాన్ని పెంపొంది స్తుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ రాష్ట్రంలో 85 లక్షల టన్నుల చెత్తను వదిలేసి వెళ్లిందని, ఒకవైపు ఆ చెత్తను తొలగిస్తూనే మరో వైపు రోజువారీ వచ్చే చెత్త ను తొలగించాల్సిన బాధ్యత తమ ప్రభుత్వం పై ఏర్పడిం దన్నారు. సర్క్యులర్ ఎకానమీ పాలసీ తీసుకొస్తున్నామని దీని ద్వారా రీసైక్లింగ్ పార్కులు తీసుకొస్తున్నామన్నారు. స్వర్ణాంధ్ర పార్క్ లు అనే నమూనా రాష్ట్రమంతటా అవ లు చేయడానికి ప్రతిపాదించిన ఒక దార్శనిక నమూనా ప్రాజెక్ట్ అని అన్నారు. ఈ పార్కులు వ్యర్థాలను తగ్గిం చడం, పునరుత్పాదక శక్తి జీవ వైవిధ్య పరిరక్షణ, ప్రజా భాగస్వామ్యం అనే లక్ష్యాలకు అనుగుణంగా ఉన్నాయని చెప్పారు. స్థిరమైన పట్టణ అభివృద్ధికి ఆదర్శప్రాయమైన ప్రదేశాలుగా ఇవి మారుతాయన్నారు. ఆరోగ్యాంధ్ర సాధించాలంటే స్వచ్ఛతలో మనందరం సమిష్టిగా ముం దుకు వెళ్లాలని తెలిపారు. గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్స్ అందరూ సమిష్టిగా పచ్చదనంపై అవగాహనకు క్షేత్ర స్థాయి పర్యటనతోపాటు ఇతర రాష్ట్రాల్లో పరిస్థి తులను తెలుసుకోవాలన్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ యూ. సుధ, కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఉద్యోగులు, డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం చేసిన వారి బంధువులు పాల్గొన్నారు.

# గుండెను పదిలంగా చూసుకోండి

- 40 ఏళ్లు దాటిన ప్రతీ వారు కనీసం 6 నెలలకోసారి బిపి పరీక్షించుకోవాలి
- జీవన శైలి మార్చుకోండి.. ఆనందంగా జీవించండి
- ఎన్టీఆర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి. చంద్రశేఖర్
- వరల్డ్ హార్ట్ డే సందర్భంగా ప్రజలకు కార్డియోలాజికల్ సొసైటీ సూచనలు




**విజయవాడ, సెప్టెంబరు 30 (జర్నలిస్ట్ ఫైల్)**

ప్రపంచ వ్యాప్తంగా సుమారు 30 శాతం అకాల మరణాలకు గుండె సంబంధిత వ్యాధులే కారణం అవు తున్నాయని, ఇందులో చాలా వరకూ నివారించదగినవే అని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, ప్రము ఖ కార్డియాలజిస్ట్, డాక్టర్ పి. చంద్రశేఖర్ అన్నారు. సోమవారం వరల్డ్ హార్ట్ డే సందర్భంగా కార్డియో లాజికల్ సొసైటీ ఆఫ్ ఇండియా ఏపి చాప్టర్ ఎగ్జిక్యూ టివ్ కమిటీ ప్రత్యేక సమావేశం జరిగింది. సూర్యాం ావుపేటలోని సొసైటీ కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశం అనంతరం అనంతరం ఎన్టీఆర్ వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ చంద్రశేఖర్ తదితరులు ప్రజలకు గుండె ఆరోగ్య సంరక్షణపై పలు సూచనలు చేశారు. ఈ సంవత్సరం "డోంట్ మిస్ ఎ బీట్" అనే థీమ్ తో గుండె సంరక్షణకు చేపట్టాల్సిన అన్నీ చర్యల గురించి తాము అవగాహన కల్పించనున్నామని వారు చెప్పారు. గుండె వ్యాధులలో ప్రధానంగా ఇస్కీమిక్ హార్ట్ డిసీజ్ (కరోనరీ ఆర్టరీ డిసీజ్), స్ట్రోక్, హైపర్‌టెన్సివ్ హార్ట్ డిసీజ్, హార్ట్ ఫెయిల్యూర్ కు సంబంధించిన విషయాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మనదేశంలో సుమారు 11 శాతం మంది గుండె జబ్బుల బారిన పడి ఉన్నారని, హై బ్లడ్ ప్రెషర్, డయా బెటిస్, అధిక బరువు వీటికి ప్రధాన కారణాలని సిఎస్ఐ ఏపీ చాప్టర్ ప్రెసిడెంట్ డాక్టర్ పి. రమణ రావు పేర్కొన్నారు. నాన్ మోడీఫయబుల్ రిస్క్ ఫాక్టర్లు (వయసు, ఆడ మగ భేదాలు, కుటుంబంలో గుండె జబ్బుల చరిత్ర ఉండడం లేదా జన్యు పరమైన కారణాలు) కాకుండా, మారుతున్న జీవన శైలి అంటే వ్యాయామం లోపించడం, సరైన ఆహారం తీసుకోక పోవడం, నిద్ర తక్కువగా ఉండడం, వత్తిడి పెరగడం, పొగత్రాగడం, మద్యం సేవించడం వంటి కారణాల వలన) నేడు అనేక మంది చిన్న వయసు వారిలోనూ గుండె జబ్బుల తీవ్రత పెరుగుతోందని, వీటిని గుర్తించి, సరైన చర్యలు పాటిస్తే గుండె సంబంధించిన సమస్యలు చాలా వరకూ తగ్గుతాయని, సిఎస్ఐ ఏపీ చాప్టర్ ట్రెజరర్ డాక్టర్ ఏ. పూర్ణానంద్ వివరిం చారు. ఒక వేళ గుండెకు సంబంధించిన ఏదైనా సమస్య తలెత్తినా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వైద్య శాస్త్ర అభివృద్ధి వలన ఏంటో మెరు గైన చికిత్సా పద్ధతులు అంద ుబాటులోకి వచ్చాయని ప్రజలు గుర్తించాలని సంస్థ సెక్రెటరీ డాక్టర్ కె. శ్రీనివాస రెడ్డి తెలిపారు. గుండె జబ్బుల సమస్యకు హై బిపి ప్రధాన కారణం అని, 40 సంవత్సరాల వయసు దాటిన ప్రతీ వారు కనీసం ఆరు నెలలకు ఒకసారి పరీక్ష చేయిం చుకొని, తమ ఆరోగ్య పరిస్థితిని గురిం చి కార్డియాల జిస్టులను సంప్రదించి తదనుగుణంగా నడుచుకో వాలని, ఈ విషయంలో స్వంత వైద్యం ప్రమాద కరమని, మందులు ఖచ్చితంగా వాడాలని, ఇంకొకరికి రాసిన మందులను వేసుకోకూడదని, తమంతట తామే బిపి కంట్రోల్లో ఉందని నిర్ణయించుకొని మందులు వేసు కోవడం ఆపేయడం లేదా డోసులను తగ్గించుకోవడం వంటివి చాలా ప్రమాదకరమని, రోజూ 10 వేల అడుగులు నడక సాధన గుండెకు మంచి చేస్తుందని, వరల్డ్ హార్ట్ డే సందర్భంగా తాము నిర్వహించే గుండె సంరక్షణా అవగాహన కార్యక్రమాల్లో పాల్గొని మరిన్ని వివరాలు తెలుకోవాలని సిఎస్ఐ ఏపీ చాప్టర్ కార్డియాలజిస్టులు తెలియజేశారు.

# యోగాను మన జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలి





### రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ, సెప్టెంబరు 30 (జర్నలిస్ట్ ఫైల్)**

యోగాను మన జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. విజయవాడ పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రాంగణంలో జరుగుతున్న 6వ జాతీయ జూనియర్, సీనియర్-సి యోగాసన ఛాంపియన్‌షిప్‌ను సోమవారం సందర్శించి విజేతలకు పతకాలు బహూ కరించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ, జాతీయ స్థాయి యోగా పోటీలు విజయ వాడలో నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. యోగాతో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లా సం లభిస్తుందన్నారు. గత జూన్ నెలలో విశాఖలో నిర్వ హించిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో సుమారు 2.50 కోట్ల మంది పాల్గొని గిన్నిస్ రికార్డు సొంతం చేసుకున్నామన్నారు. ఒకేచోట 22వేల మంది గిరిజన విద్యార్థులు సూర్య నమస్కారాలు నిర్వహించి మరో గిన్నిస్ రికార్డు సాధించామన్నారు. యోగాను ప్రపంచవ్యాప్తం చేసిన ఘనత భారత ప్రధాని నరేంద్ర మోదీకే దక్కుతుందన్నారు. యోగా అనేది మన సంస్కృ తి, మన వారసత్వ సంపదన్నారు. అమోఘమైన మన సంపదను కాపాడుకోవడంతో పాటు అభివృద్ధి సాధిం చాలన్నారు. ఇప్పటి వరకు ఒలింపిక్స్‌లో చైనా మాత్రమే అత్యధిక పతకాలు సాధిస్తుందని, యోగాను ఒలిం పిక్స్‌లో ప్రవేశపెడితే భారత్‌కు తప్పకుండా పతకాలు వస్తాయని ఈ పోటీలను చూస్తే అర్థమవు తుందన్నారు. యోగాసన భారత్ ఆధ్వర్యంలో మరింత మందికి యో గాలో శిక్షణ అందించాలని మంత్రి రవీంద్ర ఆకాం క్షించారు. రాష్ట్ర యోగాసన స్పోర్ట్స్ సం ఘం గౌరవా ధ్యక్షుడు గొట్టిపాటి వెంకట రామకృష్ణ ప్రసా ద్ మాటా ్లడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో విశాఖలో నిర్వ హించిన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని స్ఫూర్తిగా తీసుకొని విజయవాడలో జాతీయ స్థాయి పోటీలు నిర్వహించడం శు భపరిణామమన్నారు. ఈ పోటీల ద్వారా అమరావతి ఖ్యాతి మరింత పెరిగిందన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు విచ్చేసి పోటీలను ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమంలో రాష్ట్ర యోగాసన స్పోర్ట్స్ సంఘం అధ్యక్షురాలు ఎ. రాధిక, ఉపాధ్యక్షుడు రాజశేఖరరెడ్డి, ప్రధాన కార్య దర్శి పి.ప్రేమ్‌కుమార్, ఎన్‌టీఆర్ జిల్లా యోగాసన సం ఘం అధ్యక్షుడు కొంగర సాయి, తదితరులు పాల్గొన్నారు.

**సీనియర్-సి విజేతల వివరాలు ఇవే..**

హ్యాండ్ బ్యాలెన్స్ మహిళల వ్యక్తిగత విభాగంలో పి.ప్రసూన (ఆంధ్రప్రదేశ్), ఆష్మా దాస్ (పశ్చిమ బెంగాల్), పంపం దేవి (గోవా), పురుషుల వ్యక్తిగత విభాగంలో ఇంద్రజీత్ (ఏఐపీఎస్ సీబీ), వినాయక్ ఎం.కొంగి (కర్ణాటక), తన్మే అధికారి (ఉత్తరాఖండ్), బ్యాక్ బెండింగ్ మహిళల వ్యక్తిగత విభాగంలో అర్చన కవాటేకర్ (మహారాష్ట్ర), బిన్నీ కుమారి బాల (బీహార్), శీతల బైస్య (అస్సాం), పురుషులు వ్యక్తిగత విభాగంలో అయ్యంపిళ్ళై (తమిళనాడు), బీరేంద్రకుమార్ యాదవ్ (హరియాణ), రాహుల్ శాండోర్ (మహారాష్ట్ర)లు ఒక్కో విభాగంలో వరుసగా తొలి మూడు స్థానాల్లో నిలిచారు.

## పోలీసు హౌసింగ్ బోర్డు కార్యాలయంలో ఘనంగా ఆయుధ పూజ

**హైదరాబాద్**, సెప్టెంబరు 30 (జర్నలిస్ట్ ఫైల్) : తెలంగాణ రాష్ట్ర పోలీసు హౌసింగ్ బోర్డులో సోమవారం ఆయుధపూజ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా హౌసింగ్ బోర్డు ఎండి ఎం. రమేష్ తమ విభాగంలోని ఆయుధాలకు ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. పోలీసు శాఖలో ఆయుధ పూజ నిర్వహించడం ఆనవాయితీగా వస్తుండగా దీనిని పోలీసు హౌసింగ్ బోర్డు కొనసాగిస్తోంది. ఈ కార్యక్రమంలో పోలీసు హౌసింగ్ బోర్డు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బిల్లులు చెల్లించకుండా ఎన్నికల నిర్వహణ సరికాదు

### మాజీ సర్పంచ్‌ల జెఎసి అధ్యక్షుడు సుర్వి యాదయ్యగౌడ్

**హైదరాబాద్**, సెప్టెంబరు 30 (జర్నలిస్ట్ ఫైల్) : పెండింగ్‌లో ఉన్న మాజీ సర్పంచ్‌ల బిల్లుల చెల్లించకుండా ఎన్నికలు నిర్వహించడం సరికాదని మాజీ సర్పంచ్‌ల జేఏసీ అధ్యక్షుడు సుర్వి యాదయ్యగౌడ్ అన్నారు.ఈ మేరకు సోమవారం సచివాలయంలో సిఎం సహాయ కార్యదర్శి వెంకటేశ్వరరావును కలిసి సిఎం రేవంత్ రెడ్డికి తాను రాసిన బహిరంగ లేఖను అందచేశారు.2019 నుంచి 24 వరకు గ్రామాభివృద్ధి చేసిన సర్పంచుల బిల్లులు చెల్లించడం కక్ష సాధింపు తగదని,ఇప్పటికీ అనేకమంది సర్పంచులు అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకున్నారని లేఖలో పేర్కొన్నారు. ఎన్నికల షెడ్యూలు రిలీజ్ చేయడంతో బిల్లులు చెల్లించకుండా మరీ ఇబ్బం దులు నెట్టేసిన పరిస్థితులు కనపడుతున్నాయని లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం గ్రామపంచాయతీల కార్మికులకు కార్యదర్శులకు 104 కోట్లు రిలీజ్ చేయడం బాగానే ఉందన్న ఆయన సర్పంచులు మీకు ఏం పాపం చేశారని మామీద ఈ కక్ష సాధింపు అని లేఖలో ప్రశ్నించారు. ఇప్పటికైనా మీరు ఎన్నికలు నిర్వహించే లోపు మా బిల్లును చెల్లింపులో భరోసా కల్పించాలని, సీఎంను లేఖలో కోరారు.

## 47 మంది వ్యవసాయ విస్తరణాధికారులకు పదోన్నతులు

**హైదరాబాద్**, సెప్టెంబరు 30 (జర్నలిస్ట్ ఫైల్) : రాష్ట్రంలో పనిచేస్తున్న వ్యవసాయ విస్తరణాది కారులకు ఎట్టకేలకు పదోన్నతులు లభించాయి. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 47 మంది వ్యవసాయ విస్తరాణాధికారులకు తెలంగాణ ప్రభుత్వం ప్రమోషన్లను కల్పిస్తూ నిర్ణయం తీసుకుంది. మల్టీ జోన్1 పరిధిలో పనిచేస్తున్న 29 మంది వ్యవసాయ విస్తరణాధికారులు, మల్టీ జోన్2 పరిధిలో పనిచేస్తున్న 18 మంది వ్యవసాయ విస్తరణాధికారులకు పదోన్నతి కల్పించారు. ఏడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యపై ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని పదోన్నతుల ప్రక్రియను పూర్తి చేయించింది.

## వడ్డీ వ్యాపారుల నుండి రైతులకు విముక్తి

### మనీ లెండింగ్ యాక్ట్ తెచ్చిన సర్కార్

**హైదరాబాద్**, సెప్టెంబరు 30 (జర్నలిస్ట్ ఫైల్) : తెలంగాణలో వడ్డీ వ్యాపారుల వేధింపుల నుంచి రైతులను రక్షించేందుకు రాష్ట్ర సర్కార్ మనీ లెండింగ్యాక్ట్ తీసుకొచ్చింది. రాష్ట్రంలో ఈ యాక్టు 1349ను కఠినంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ చేసింది. పంట పెట్టుబడుల కోసం తప్పని సరి పరిస్థితుల్లో అన్నదాతతలు వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు రుణాలు తీసుకుంటారని ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. వడ్డీ వ్యాపారులు వేస్తున్న అధిక వడ్డీభారంతో రైతుల అప్పులు పెరిగిపోతున్నాయని, దీంతో అసలు, వడ్డీ కలిపి చెల్లించలేక రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని గతంలో రాష్ట్ర రైతు కమిషన్ ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. దీంతో వాటిని తీర్చలేని అప్పుల ఊబిలో కూరుకుపోతున్న రైతులు గత్యంతరం లేని పరిస్థితుల్లో ఆత్మహత్యలకు పాల్పడుతున్నట్లు తెలిపింది. రైతు కమిషన్ నివేదికలోని పలు అంశాలను పరిగణనలోనికి తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం మనీలెండింగ్ యాక్ట్ అమలు కఠినంగా చేయాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలిచ్చింది.

## అశ్వారావుపేటలో కొత్తగా పామాయిల్ ఫ్యాక్టరీకి కృషి

### ఆయిల్‌ఫెడ్ చైర్మన్ రాఘవరెడ్డి

**హైదరాబాద్**, సెప్టెంబరు 30 (జర్నలిస్ట్ ఫైల్) : రాష్ట్రంలో ఆయిల్ పామ్ తోటల విస్తీర్ణం పెరుగుతున్న నేపథ్యంలో, అందుకు అనుగుణంగా గెలల దిగుబడిని దృష్టిలో ఉంచుకొని అశ్వారావుపేట లో కొత్తగా ఫ్యాక్టరీ నిర్మాణానికి కృషి చేస్తానని తెలంగాణ కోపరేటివ్ ఆయిల్ సీడ్ గ్రోయర్స్ ఫెడరేషన్ (టిజి ఆయిల్ ఫెడ్) చైర్మన్ జంగా రాఘవరెడ్డి తెలిపారు. పామాయిల్ సాగు విస్తరణలో భాగంగా వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తున్న నేపథ్యంలో ఆయన ఖమ్మం జిల్లా దమ్మపేట మండలం అప్పారావుపేట, అశ్వారావుపేట మండలం నారం వారి గూడెం ఆయిల్ పామ్ నర్సరీని, ఫ్యాక్టరీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా అప్పారావుపేట ఫ్యాక్టరీని పరిశీలించి ఉద్యోగులు, సిబ్బందితో రివ్యూ చేశారు. అనంతరం అశ్వారావుపేట ఫ్యాక్టరీలో గెలల క్రషింగ్ పవర్ ప్లాంట్ ను తనిఖీ చేసి వాటి పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కల్లూరుగూడెంలో కొత్తగా పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం జరుగుతోందన్నారు.

# రోడ్లకు వరద నష్టాలపై అంచనాలు వేయండి



### టిమ్స్ ఆస్పత్రులు, మెడికల్ కాలేజీలు, ఐడిఓసిలను వేగంగా చేపట్టాలి

### అధికారులతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమీక్ష

**హైదరాబాద్**, సెప్టెంబరు 30 (జర్నలిస్ట్ ఫైల్) : భారీ వర్షాలతో దెబ్బతిన్న రోడ్లను క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిశీలించి వాటి తాత్కాలిక, శాశ్వత మరమ్మతుల అంచనాలు రూపొందించాలని ఆర్అండ్‌బి, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆర్అండ్‌బి శాఖ పరిధిలోని పలు పనుల పురోగతిపై సోమవారం మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. తుది దశకు చేరుకున్న ములుగు, వరంగల్, కరీంనగర్ జిల్లాల కలెక్టరేట్లు నిర్మాణాలు త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి వచ్చేందుకు అధికారులు రేయింబవళ్లు కష్టపడాలన్నారు. నారాయణపేట, ఆదిలాబాద్ జిల్లా కలెక్టరేట్ల పనుల్లో వేగం పెంచాలని, ఆర్అండ్‌బి పరిధిలో నిర్మితం అవుతున్న ప్రతి భవన నిర్మాణాలు ప్రభుత్వం విధించిన నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని పునరుద్ఘాటించారు. నేషనల్ హైవేలు, పురోగతిలో ఉన్న ఫ్లై ఓవర్లపై ఆరా తీసిన మంత్రి... పనుల్లో వేగం పెంచాలన్నారు. ఎన్నికల కోడ్ తర్వాత పూర్తి స్థాయిలో సమీక్ష నిర్వహిస్తానని, ముఖ్యమంత్రితో మాట్లాడి హ్యామ్ రోడ్లపై ఒక స్పష్టమైన విధానాన్ని తీసుకువస్తామని మంత్రి అధికారులతో అన్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టగానే పూర్తి స్థాయి తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని, శాశ్వత పునరుద్ధరణ కోసం మళ్ళీ క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయాలని ఈఎన్‌సి మోహన్ నాయక్‌ను మంత్రి ఆదేశించారు. ఈఎన్‌సి మాట్లాడుతూ .. 1062 ప్రాంతాల్లో, 1370 కి.మీ స్టేట్ రోడ్స్ దెబ్బతిన్నాయని, 68 రోడ్లు కోతకు గురికాగా, 38 తాత్కా లిక పునరుద్ధరణ చేసినట్టు.. ఓవర్‌ఫ్లో ఉన్న 520 గాను 478 చోట్ల తగ్గుముఖం పట్టాయన్నారు. 445 చోట్ల ట్రాఫిక్ అంతరాయం ఏర్పడితే, ఇప్పటికే 375 చోట్ల పునరుద్ధరణ చేసినట్టు తెలిపారు. సుమారు 306 కోట్ల సిడి వర్క్స్ దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. ప్రాథమిక అంచనా ప్రకారం తాత్కాలిక పునరుద్ధరణ కోసం రూ. 72.49 కోట్లు, శాశ్వత పునరుద్ధరణకు రూ. 1263.33 కోట్లు అవుతాయని అధికారులు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా టిమ్స్ హాస్పిటల్స్, మెడికల్ కాలేజీలు, ఇంటిగ్రేటెడ్ జిల్లా కలెక్టరేట్ల పనుల పురోగతిని మంత్రి అడిగి తెలుసుకున్నారు. టిమ్స్ హాస్పిటల్స్, మెడికల్ కాలేజీల పనుల వేగం పెంచి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆదేశించారు. సమీక్ష సమావేశంలో ఈఎన్‌సి మోహన్ నాయక్, సిఈలు రాజేశ్వర్ రెడ్డి, బి.వి రావు, లక్ష్మణ్, ఎం.శ్రీనివాస్ రెడ్డి, కిషన్ రావు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు అండగా ప్రభుత్వం : మంత్రి సీతక్క

**హైదరాబాద్**, సెప్టెంబరు 30 (జర్నలిస్ట్ ఫైల్) : జర్నలిస్టులకు ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని పంచాయితీరాజ్‌శాఖ మంత్రి సీతక్క అన్నారు. సోమవారం నాంపల్లిలోని తెలంగాణ మీడియాఅకాడమి ఆడిటోరియంలో జర్న లిస్టుల సంక్షేమ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజయ్యారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..మీడియా రంగంలో వృత్తిని కొనసాగిస్తూ అమరులైన జర్నలిస్టులకు జోహార్లు అర్పించారు. జర్న లిస్టులు సమాజంలోని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తారన్నారు. అదేవిధంగా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేస్తూ ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నారు అని అన్నారు. చనిపోయిన జర్నలిస్టు కుటుంబాలకు ఆర్థిక చేయూతను అందించడం వలన ఆయా కుటుం బాలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. అదే విధంగా జర్నలిస్టులకు వృత్తి ప్రభుత్వం చేపట్టిన గృహ నిర్మాణ పథకంలో ఇండ్లు లేని జర్నలి స్టులకు ఇండ్లను కేటాయించాలని, మరణించిన కుటుంబాలకు హెల్త్ కార్డులు అందజేసేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నట్లు మంత్రి తెలియజేశారు.

సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ సి.హెచ్. ప్రియాంక మాట్లాడుతూ, మీడియా అకాడమి భవనం బహుళ అంతస్తులలో కొనసాగుతున్నందున అందులో శిక్షణ కోసం ఆడిటోరియం ఉండడంతో జర్నలిస్టులకు ఏ.ఐ., సోషల్ మీడియా, భాషపై పట్టు కోసం నిరంతరం జర్నలిస్టులకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జర్నలిస్టుల సౌకర్యార్థం కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, 18 మంది మరణించిన వర్కింగ్ జర్నలిస్టుల ప్రతి కుటుంబానికి ఒక లక్ష రూపాయలు, అయిదు సంవత్సరాల వరకు పెన్షన్ మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రమాదాలు/ దీర్ఘకాలికంగా అనారోగ్యం బారిన పడిన ఆరుగురు వర్కింగ్ జర్నలిస్టులకు లక్ష రూపాయలు,ఒక జర్నలిస్టుకు యాభై వేలు, మొత్తం 24 లక్షల 50 వేల రూపాయల ఆర్థిక సహాయం చెక్కులను మంత్రి చేతుల మీదుగా లబ్దిదారులకు అందజేయడం జరిగింది. ఇప్పటికే కొన్ని జిల్లాలలో శిక్షణా తరగతులు నిర్వహించామన్నారు.

## జాతీయస్థాయి సాంస్కృతిక వారధిగా బతుకమ్మ సంబురాలు

### సాంస్కృతిక, పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

### 29 రాష్ట్రాల నుండి హాజరైన మహిళా ప్రతినిధులు

### ఆట-పాట, నృత్యాలతో అంబరాన్నంటిన తొమ్మిది రోజుల బతుకమ్మ వేడుకలు

**హైదరాబాద్ (రవీంద్రభారతి)**, సెప్టెంబరు 30 (జర్నలిస్ట్‌ఫైల్): భారతీయ సాంస్కృతిక, సంప్రదాయ వారసత్వంగా వందలయేళ్ల తరబడి వస్తున్న బతుకమ్మ పండుగ సంబరాలు జాతీయస్థాయి సాంస్కృతిక వారధిగా నిలుస్తుందని రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, పురావస్తుశాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మక జాతీయ వేదిక రవీంద్రభారతిలో గత 9రోజులుగా జరుగుతున్న బతుకమ్మ సంబరాలకు కల్చర్, లాంగ్వేజ్ ఇండియన్ కనెక్షన్ (క్లిక్) అనే సంస్థ నిర్వహణలో వినూత్నరీతిలో ఉభయ తెలుగు రాష్ట్రాలతోపాటు దేశంలోని మొత్తం 29 రాష్ట్రాల నుండి మహిళా ప్రతినిధులను ఆహ్వానించి తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల గురించి పరిచయం చేయడం హర్షదాయకమన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా దేశవ్యాప్తంగా ఒకరి సంస్కృతిని మరొకరు తెలుసుకోవడం, పరస్పర సంబంధ బాంధవ్యాలు పెంపొందించుకోవడం సాధ్యమవుతుందన్నారు. ఈ సంబరాలు దేశంలో ఏదో ఒక ప్రాంతానికి పరిమితం అయినట్లు కనిపించినా అంతర్గతంగా చూస్తే అన్ని రాష్ట్రాల్లోనూ ఇలాంటి ఉత్సవాలు ఏదో ఒక రూపంలో ఉంటాయని, వాటిని అందరూ తెలుసుకొని జరుపుకోవాలని జూపల్లి చెప్పారు. రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. ఏనుగు నరసింహారెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించిన వెనువెంటనే ఇంతటి మహోన్నత కార్యక్రమాలు అద్భుతం, విజయవంతంగా నిర్వహించడం ఆయన కార్యదీక్ష, పట్టుదలకు నిదర్శనమని కొనియాడారు. ఈ కార్యక్రమానికి తెలుగురాష్ట్రాల నుండి కన్వీనర్లు వ్యవహరిస్తున్న జి.అన్నపూర్ణ, కె.వీణలు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో దసరా నవరాత్రుల 9రోజులూ మట్టితో బొమ్మలుచేసి అందులో అమ్మవారిని ఆవాహనచేసి పూజిస్తే... తెలంగాణలో ప్రకృతిలోని పూలతో బతుకమ్మలను చేసి వివిధ నామకరణలతో బతుకమ్మను పలురకాలుగా ఆరాధిస్తారని, రెండూ ప్రకృతికి సంబంధించిన పండుగలే అన్నారు. అన్నిరాష్ట్రాల్లోనూ అమ్మవారిని వారివారి సంస్కృతి సంప్రదాయాలనుబట్టి ఎంతో భక్తిశ్రద్ధలతో ఆరాధించడం దేశవ్యాప్తంగా ఉందని తెలిపారు. అన్నిరాష్ట్రాల ప్రతినిధులు ఒక్కచోట కలిసి ఐకమత్యంతో చర్చించుకోవడం ఎంతో ఆనందం, స్ఫూర్తిదాయకంగా ఉందని ఆనందోత్సాహాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాసంస్థలకు చెందిన 60మందికిపైగా కూచిపూడి నృత్యకారిణులు పాల్గొని తమ నాట్య విన్యాసాలతో తన్మయుల్ని చేశారు.



పుష్పాలతో 29 రాష్ట్రాల మహిళా ప్రతినిధులను ఆహ్వానిస్తున్న క్లిక్ సంస్థ బాధ్యులు

## పిహెచ్‌డి కేటగిరీ-2లో 667 మందితో భర్తీ పూర్తి

### 12 ఫ్యాకల్టీల్లో అడ్మిషన్లు చేపట్టిన ఉస్మానియా యూనివర్సిటీ

**హైదరాబాద్**, సెప్టెంబరు 30 (జర్నలిస్ట్ ఫైల్) : ఉస్మానియా విశ్వవిద్యాలయంలో 2025-26 విద్యా సంవత్సరంలో కేటగిరీ-2 పిహెచ్‌డి ఫలితాలను సోమవారం ప్రకటించింది. 12 ఫ్యాకల్టీలలో ఉన్న 667 పిహెచ్‌డి పరిశోధక విద్యా ఖాళీలు భర్తీ అయినట్టు యూనివర్సిటీ విసి ప్రొఫెసర్ ఎం కుమార్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేష్ రెడ్డి ప్రకటించారు. ప్రవేశ ప్రక్రియలో భాగంగా అర్హత ప్రమాణాల క్షుణ్ణమైన పరిశీలన, కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సిబిటి), ప్రవేశ ఫలితాల ప్రకటన, అకడమిక్ మెరిట్, అందుబాటులో ఉన్న ఖాళీలు, రిజర్వేషన్ నిబంధనల ఆధారంగా తుది షార్ట్‌లిస్టింగ్ కోసం వివరంగా నిర్వహించిన ఇంటర్వ్యూ దశ వంటి అనేక దశలు ఇందులో ఉన్నాయన్నారు. అడ్మిషన్ల ప్రక్రియను పారదర్శకంగా, వృత్తిపరంగా నిర్వహించినందుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం అభినందించారు. 12 ఫ్యాకల్టీల డీన్‌లు, విభాగాల అధిపతులు, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్‌పర్సన్‌లు, ప్రిన్సిపాల్స్, సహాయక సిబ్బందిని ప్రత్యేకంగా ప్రశంసించారు. వివిధ ఫ్యాకల్టీల నుండి 2,906 మంది అభ్య ర్థులు ఇంటర్వ్యూల కోసం షార్ట్‌లిస్ట్ అయ్యా రు. సైన్స్ ఫ్యాకల్టీలో అత్యధికంగా 995 మంది అభ్య ర్థులు ఇంటర్వ్యూల కోసం షార్ట్‌లిస్ట్ అయ్యారు. ఆర్ట్స్ ఫ్యాకల్టీ నుండి 451 మంది, ఇంజనీరింగ్ ఫ్యాకల్టీ నుండి 341 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూల్లో పాల్గొన్నారు. అత్యధికంగా 306 సీట్లు లభించాయి. ఆ తరువాత ఇంజనీరింగ్ ఫ్యాకల్టీకి 167 సీట్లు కేటాయించారు. ఆర్ట్స్‌లో 52 సీట్లు, కామర్స్‌లో 42 సీట్లు, ఎడ్యుకేషన్‌లో 17 సీట్లు, మేనేజ్‌మెంట్ 14 సీట్లు, ఓరియంటల్ లాంగ్వేజెస్ 13 సీట్లు, సోషల్ సైన్సెస్ 36 సీట్లు, ఇన్ఫర్మాటిక్స్ 4 సీట్లు, లా కోర్సులో 7 సీట్లు, ఫార్మసీలో 3 సీట్లు, టెక్నాలజీలో 6 సీట్లు భర్తీ అయ్యాయి. మొత్తం 667 మంది అభ్యర్థులు షార్ట్‌లిస్ట్ అయ్యారని తెలిపారు. తుది ఫలితాలు ఓయు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని అధికారులు తెలిపారు.

## 'కాళేశ్వరం' సొమ్ముతో సభలు పెడుతున్న బిఆర్ఎస్

### బిజెపి నేత గువ్వల బాలరాజు

**హైదరాబాద్**, సెప్టెంబరు 30 (జర్నలిస్ట్ ఫైల్) : కాళేశ్వరం ప్రాజెక్టులో దోచుకున్న అవినీతి సొమ్ముతో బిఆర్ఎస్ జన గర్జన పేరుతో సభలు పెడుతుందదని బిజెపి నేత ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆరోపించారు. సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో గువ్వల బాలరాజు మాట్లాడుతూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అచ్చంపేటలో ఏం చెప్పారో ఎవరికి అర్థం కాలేదని సైటైర్‌లు వేశారు. బిఆర్ఎస్ నాకు ఏదో తక్కువయిందని బిజెపిలోకి రాలేదన్నారు. నేను మీ బండారం బయటపడితే ఒక్క అడుగు కూడా బయట పట్టలేరని అన్నారు. దుందుభి వాగులో ఇసుక రవాణాపై ఉద్యమం చేస్తామంటే బిఆర్ఎస్ ముందుకు రాలేదన్నారు. బిజెపి అధిష్టానంతో చర్చించి సిరిసిల్లలో సింహగర్జన చేస్తానన్నారు. రిజర్వేషన్లపై నిరుద్యోగ యువత వేసిన పిటిషన్ పై భిక్షాటన చేసైనా పెద్ద న్యాయవాదులతో న్యాయ పోరాటం చేస్తానన్నారు. ప్రజలకు అవసరం లేని పార్టీలను భూస్థాపితం చేయడమే నా ముందున్న లక్ష్యమన్నారు.



## పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు పరాభవం ఖాయం

### ఎంపి మల్లు రవి

**హైదరాబాద్**, సెప్టెంబరు 30(జర్నలిస్ట్ ఫైల్): పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు పరాభవం తప్పదని నాగర్‌కర్నూల్ ఎంపి డా.మల్లు రవి అన్నారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలోనే తెలంగాణ ప్రజలకు మేలు జరుగుతుందని వ్యాఖ్యా నించారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని బిల్లును ప్రవేశపెట్టి గవర్నర్ దగ్గరకు పంపించింది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. మూడు నెలల వరకు బిల్లును క్లియర్ చేయకపోతే ఆమోదించినట్టుగానే భావించి ప్రభుత్వం అమలు చేయాలని సుప్రింకోర్టు స్పష్టం చేసిందన్నారు. తెలంగాణ హైకోర్టు అక్టోబర్ 30లోపే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని చెప్పిందన్నారు.

ఈ నేపథ్యంలో 29వ తేదీన ఎన్నికల సంఘం లోకల్ బాడీ ఎలక్షన్ నిర్వహించడానికి ఆదేశాలు జారీ చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని సంకల్పించారు. గతంలో ఎంతో మంది ఈ రిజర్వేషన్లపై రాజకీయాలు చేసినా అది కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలోనే సాధ్యమైంది. రిజర్వేషన్ల విషయంలో ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి లేదని బిఆర్ఎస్ పార్టీ నాయకులు విమర్శించారు. అలా విమర్శించిన బిఆర్ఎస్ నేతలు తమ పశ్చాత్తాపాన్ని వ్యక్తపరచాలని డిమాండ్ చేస్తున్నామని మల్లు రవి డిమాండ్ చేశారు. ఈ సమయంలోనూ కూడా కెటిఆర్ అచ్చంపేట సమావేశంలో సిఎం గురించి ఇష్టానుసారంగా మాట్లాడారు. అధికారం నుంచి దిగిపోయినా, ప్రజలు ఛీకొట్టినా, పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా ఇవ్వలేదు. అయినా వారిలో మార్పు రావడం లేదు. ముఖ్యమంత్రి గురించి అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇప్పుడు సిఎం అమలు చేయని వాటిని ప్రజల ముందు పెడతామని అంటున్నారు. పెట్టండి.. 10 ఏళ్లలో మీరు రెండు పడక గదుల ఇళ్లు ఇస్తామని చెప్పారు. కానీ ఇవ్వలేదు. కానీ మేము ఒకటిన్నరేళ్లలో, నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్‌పై రాయితీ ఇస్తున్నాం. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పని. 65 వేల ఉద్యోగాలు టిజిపిఎస్‌సి ద్వారా ఇచ్చామన్నారు. తాము ప్రజలను మోసం చేయలేదన్నారు.

## అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ 26వ స్నాతకోత్సవం

### ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న, విద్యావేత్త ప్రేమ్‌రావత్‌లకు గౌరవ డాక్టరేట్లు

### డిగ్రీలో 35, పిజిలో 51 బంగారు పతకాలు

**హైదరాబాద్**,సెప్టెంబరు 30(జర్నలిస్ట్ ఫైల్):రాష్ట్రంలో కొనసాగుతున్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 26వ స్నాతకోత్సవాన్ని మంగళవారం నిర్వహించనున్నారు. స్నాతకోత్స వానికి ముఖ్యఅతిథిగా ఇగ్నో ఉపకులపతి ప్రొఫెసర్ ఉమా కాంజీలాల్ హాజరుకానున్నారు. స్నాతకోత్సవంలో ప్రజాకవి, గాయకుడు, ఎమ్మెల్సీ గోరేటి వెంకన్నతోపాటు ప్రముఖ విద్యావేత్త ప్రేమ్‌రావత్‌లకు గౌరవ డాక్టరేట్లను అందజేయనున్నారు. డిగ్రీలో 35, పీజీలో 51 బంగారు పతకాలు, ఇద్దరు ఖైదీలకు బంగారు పతకాలను ఇవ్వనున్నారు. గవర్నర్, యూనివర్సిటీల ఛాన్సలర్ అయిన జిష్ణుదేవ్‌వర్మ స్నాతకోత్స వంలో పాల్గొంటారు. ముఖ్యఅతిథిగా ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూని వర్సిటీ (ఇగ్నో) న్యూఢిల్లీ ఉపకులపతి ప్రొఫెసర్ ఉమా కాంజీలాల్ హాజరై స్నాతకోత్సవ ప్రసంగం చేయనున్నారు. నేడు జరిగే 26వ స్నాతకోత్సవంలో 60,288 మంది అభ్యర్థులు డిగ్రీలు, డిప్లొమా సర్టిఫికెట్లు అందుకోనున్నారు. ప్రఖ్యాత కవి, గేయ రచయిత, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న తెలుగు సాహిత్య వ్యాప్తికి వారు చేసిన సేవలకుగాను, అదేవిధంగా ప్రఖ్యాత శాంతి విద్యాప్రచారకులు, ప్రపంచ వ్యాప్తంగా ఆరోగ్యకర విధానంలో పాఠశాలల్లో విద్యార్థుల చేరికలను పెంపొందించి, నేరాల శాతం తగ్గించడానికి కృషి చేస్తున్న విద్యా వేత్త ప్రేమ్ రావత్‌కి డాక్టర్ ఆఫ్ లెటర్స్ (హానరిస్ కాసా - గౌరవ డాక్టరేట్)తో సత్కరించనున్నారు. అండర్ గ్రాడ్యుయేట్‌లో 35,346 మంది, పోస్ట్ గ్రాడ్యుయేట్‌లో 24,942 మంది సర్టిఫికెట్స్ అందుకోనున్నారు. వివిధ జైళ్లలో విద్యభ్యసించిన 203 మంది ఖైదీ అభ్యర్థులు డిగ్రీలు పట్టాలు పొంద నున్నారు. ఇద్దరు ఖైదీలు గునకల్ యుగంధర్, యూజీలో.. దొప్పల్పూడి నాగరాజ కుమారి పిజిలో బంగారు పతకాలు అందుకోనున్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేస్తాం : మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్**, సెప్టెంబరు 30 (జర్నలిస్ట్ ఫైల్) : తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరాం సమావేశమయ్యారు. తెలంగాణ పోరాట యోధులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుచేయడానికి ముఖ్యమంత్రి చొరవ తీసుకోవాలని కోదరండరామ్ కోరారు. ఉద్యమకారులకు మేము ఇచ్చిన హామీలు అమలు చేసేలా కార్యాచరణ తీసుకుంటాం, మీ పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉందని మంత్రి పొన్నం తెలిపారు.

తెలంగాణలో సామాజిక న్యా యం అమలుకోసం హైకోర్టులో రిజర్వేషన్ అమ లుకు అఫిడవిట్ దాఖలు చేయాలని 42శాతం బిసిలకు రిజర్వేషన్ కల్పించేందుకు మీరు తొలిఅడుగు వేయాలని కోరారు.

## 12న విజయవాడలో ఒబిసిల జాతీయస్థాయి సదస్సు

### చట్టసభల్లో రిజర్వేషన్‌లు సాధిస్తాం: ఎంపి ఆర్.కృష్ణయ్య ధీమా

**హైదరాబాద్(సైఫాబాద్)**, సెప్టెంబరు 30 (జర్నలిస్ట్ ఫైల్) : దేశ జనాభాలో సగానికిపైగా ఉన్న బిసిలకు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో 50 శాతం రిజర్వే షన్‌లు కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అక్టోబరు 12న విజయవాడలో ఒబిసిల జాతీయస్థాయి సదస్సు నిర్వహిస్తున్నామని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య తెలిపారు. ఈ మేరకు సోమ వారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో దక్షిణ భారత బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు జబ్బాల శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సదస్సుకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సదస్సులో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళకు చెందిన వేలాది మంది ఒబిసిలు పాల్గొంటారని చెప్పారు.

ముఖ్య అతిధులుగా నలుగురు కేంద్ర మంత్రులు, మేధావులు, ప్రొఫెసర్లు, 20 మంది వివిధ పార్టీలకు చెందిన ఎంపిలు పాల్గొంటారని తెలిపారు.

ఈ సదస్సు తరువాత హైదరాబాద్, బెంగళూరు, తమిళనాడు, ఢిల్లీలోనూ ఒబిసిల జాతీయ సదస్సులు నిర్వహించి ఒబిసిల సత్తా తెలియజేస్తామన్నారు. కుల గణన తరువాత అన్ని రంగాల్లో ముఖ్యంగా ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్యా, ఉద్యోగరంగాల్లో జనాభా ప్రాతిపదిక వాటా లభిస్తుందని, అన్ని కోణా ల్లో కులగణన తర్వాత సమాజంలో విప్లవాత్మక మార్పు వస్తుందన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య. చిత్రంలో జబ్బాల శ్రీనివాస్, గుజ్జ సత్యం తదితరులు

## మావోయిస్టులపై కేంద్రమంత్రి అమిత్‌షా వ్యాఖ్యలు తీవ్రతరం

### సిపిఐ మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్‌రెడ్డి ఖండన

**హైదరాబాద్**, సెప్టెంబరు 30 (జర్నలిస్ట్ ఫైల్) : మావోయిస్టులతో చర్చలు లేవని, వారి అంతం చూస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. మావో యిస్టులపై అమిత్ షా వ్యాఖ్యలు చాడ తప్పు పట్టారు. మావోయిస్టులతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. మావోయిస్టులతో చర్చలు జరిపి ఆపరేషన్ కగారును వెంటనే నిలిపి వేయాలని డిమాండ్ చేశారు. అమిత్ షా వ్యాఖ్యల పట్ల అభ్యంతర వ్యక్తం చేస్తూ .. దేశంలో ప్రజాస్వామ్యం ఉన్నదా? అని ఆయన ప్రశ్నించారు. మావోయిస్టులు కానీ, కమ్యూ నిస్టులు కానీ అంతరాలు లేని సమాజం రావా లనీ, సంపద అందరికీ చెందాలని కోరుకుం టారన్నారు. దేశ స్వాతంత్ర ఉద్యమం కూడా భూమికోసం భుక్తి కోసం స్వేచ్ఛ కోసం జరిగిందన్నారు. దేశానికి స్వాతంత్రం సిద్ధించిన 78 సంవత్సరాలలో లక్షల కోట్లకు అంబానీ అదాని లాంటివారు పడగలెత్తారని.. కానీ తిండి లేక భిక్షాటన చేస్తున్న ప్రజలు చాలామంది ఉన్నారన్నారు. కేంద్రంలో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత .. దేశంలో అంతరాలు మరింత పెరిగాయని, నిరుద్యోగం పెరిగిందని చాడ వెంకట్ రెడ్డి విమర్శించారు. కేంద్ర మంత్రి అమిత్ షా ఆపరేషన్ కగారు పేరుతో నక్సలైట్లను చంపడం వల్ల ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు, ప్రగతిశీల శక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. దేశానికి స్వాతంత్రం కూడా చర్చలు జరిపి తర్వాతనే సిద్ధించిందనీ .. అటువంటి నేపథ్యం లో మావోయిస్టుతో ఆర్థిక, సామాజిక చర్చలు జరిపి పరిష్కరించాలని చాడ వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు.

## కుటుంబ ఆనందాలు సేవాకార్యక్రమాలతో నిర్వహించడం అభినందనీయం



○ ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్

**తెనాలి,(జర్నలిస్ట్ ఫైల్)** కుటుంబంలో ఆనంద సమయాలను సేవాకార్యక్రమాలతో జరుపుకోవడం అభినందనీయమని, బిషప్ గడం సాదుధామస్ ఏర్పాటు చేసిన సేవాకార్యక్రమాలలో ముఖ్య అతిధిగా పాల్గొన్న సందర్భంగా ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. ఆర్ఇఐ మినిస్ట్రీస్ ఫాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ తెనాలి సంస్థ ఉపాధ్యక్షులు బిషప్ గడ్డం సాధు ధామస్ తేజ దంపతుల కుమార్తె హార్లీ విక్టోరియ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని, మంగళవారం గడ్డం ధామస్ ప్రాంగణంలో, పాస్టర్లకు బ్యాగుల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయగా, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిధిగా పాల్గొని, బ్యాగుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. బిషప్ సాధుధామస్ సేవలను ప్రశంశించారు. కుటుంబ ఆనందాలను సేవాకార్యక్రమాలతో జరుపు కోవడం అభినందనీయం అన్నారు. మల్లవరపు విజయ్ అద్యక్షత వహించిన ఈకార్యక్రమంలో పట్టణ టిడిపి అద్యక్షులు మహ్మద్ ఖుద్దూస్, 19 వ వార్డు కౌన్సిలర్ పసుపులేటి త్రిమూర్తులు, పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎం విజయ్ కుమార్, హార్వెస్ట్ ఇండియా మేనేజర్ శుద్ధపల్లి నాగరాజు, కౌన్సిలర్ దేశి యుగంధర్, పార్టీ నాయకులు రావితేజ, కోళ్లపూడి రాజు జాషువా తదితరులు పాల్గొన్నారు.

## దళిత, గిరిజన ఉద్యోగుల సమైక్య అధ్యక్షులు బుజ్జికి 'జాషువా ప్రతిభా పురస్కారం'



**వినుకొండ (జర్నలిస్ట్ ఫైల్) :** వినుకొండ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సెంటర్‌లో జీవనజ్యోతి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పద్మభూషణ్ కవి కోకిల, నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా 130వ జయంతి సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వినుకొండ శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే, గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ మాజీ చైర్మన్ మక్కిన మల్లికార్జున్ రావు హాజరయ్యారు. వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన వారికి పురస్కారాలు అందజేయగా, వైద్య రంగంలో చేసిన సేవలకు గుర్తింపుగా "జాషువా ప్రతిభా పురస్కారం"ను ఆంధ్రప్రదేశ్ వైద్య మిత్ర దళిత గిరిజన కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు మాచర్ల బుజ్జికి ప్రదానం చేశారు. ఈ పురస్కారం అందుకోవడం పట్ల రాష్ట్రవ్యాప్తంగా వైద్య మిత్రాలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా నాయకులు పళ్ళమీసాల దాసయ్య, రాష్ట్ర కార్యదర్శి హరిబాబు నాయక్, పల్నాడు జిల్లా వైద్య మిత్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు, హనుమంతరావు, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, గవర్నమెంట్ హాస్పటల్ సిబ్బంది సాగర్, బాబు, టినిల్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# పనిచేయని కాంట్రాక్టర్లను తొలగించండి : ఎమ్మెల్యే నసీర్

- ○ మరోసారి కాంట్రాక్టులో పాల్గొనకుండా బ్లాక్ లిస్టులో పెట్టండి
- ○ స్వచ్ఛమైన నీరందించేందుకు కృషి
- ○ చౌకబారు విమర్శలను ప్రజలే తిప్పి కొడతారు
- ○ శివ నాగరాజు కాలనీ సంపత్ నగర్ లో రూ.1.23 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్) :** మంచినీటి సరఫరా బలోపేతం దిశగా చర్యలు చేపడుతున్నామని, ఇందులో అలసత్వం వహించే కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. మంగళవారం శివ నాగరాజు కాలనీ, సంపత్ నగర్ ప్రాంతాల్లో రూ. 1. 23 లక్షలతో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. తొలుత ఆయా ప్రాంతాలకు వెళ్లిన నసీర్ కు స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం శివనాజు కాలనీ నగర్ లో రూ. 97.50 లక్షలు, సంపత్ నగర్ లో రూ. 25.50 లక్షలతో సీసీ డ్రెయిన్లు, రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గతంలో వర్షాలు కురిస్తే లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యేవని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారని గుర్తు చేశారు. అయితే తాము ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టామని వెల్లడించారు. నగరంలో నూతన అభివృద్ధి ప్రాజెక్టులు చేపట్టిన కాంట్రాక్టర్లు బాధ్యతగా పని చేయాలని సూచించారు. ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే వారిని వెంటనే తొలగించాలన్నారు. అవసరమైతే వారిని మరోసారి కాంట్రాక్టులో పాల్గొనకుండా బ్లాక్ లిస్టులో పెట్టాలన్నారు. గుంటూరు నగరంలో తాగు నీరు స్వచ్ఛంగా అందించేందుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు. నగరం విస్తరణం దృష్ట్యా నూతన పైపులైన్ల నిర్మాణం చేపట్టామని, భారీ వర్షాలు కురిసినందిన నేపథ్యంలో కొన్ని ప్రాంతాల్లో కలుషితం అయ్యే అవకాశం ఉందని తెలిపారు. వీటిని గుర్తించి వెంటనే నివారణ చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని తెలిపారు. కొందరు పనిగట్టుకుని చౌకబారు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు దీనిని ప్రజలే గమనిస్తున్నారని స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి సహకారంతో గుంటూరు నగరాన్ని రోల్ మోడల్ గా తీర్చిదిద్దేందుకు నడుం కట్టామని, 24 గంటలపాటు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తున్నామని వెల్లడించారు. ఇది మాటలు చెప్పే ప్రభుత్వం కాదని, చేతల్లో చేసి చూపించే ప్రభుత్వమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ గోళ్ళ ప్రభాకర్, డివిజన్ అధ్యక్షులు ఎర్రగుంట్ల ఆనంద్, గుంటి నరసింహారావు, దేవరపల్లి కుమార్, చావా కృష్ణ, సన్నిధి శ్రీనివాసరావు, కొమ్ము కిరణ్, గోగినేని శ్రీనివాసరావు, చిట్టేం సింధు,రావి వెంకటాద్రి, ముతకాని రాజేష్, నాగూర్ వలి, రెహమాన్, జనార్ధన్, మహబూబ్ పీరా, మురళి, బాలు, నరేంద్ర, వెంకట్రావు, బిట్రా నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్‌కు మనో ధైర్యమే మందు

○ సిజిహెచ్ఎస్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ టి. సిహెచ్. కోటేశ్వరరావు



**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్) :** ప్రస్తుతం ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న భూతం క్యాన్సరే నని, ఆ మహమ్మారిని ఎదుర్కొనేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని సిజిహెచ్ఎస్ ( సెంట్రల్ గవర్నమెంట్ హెల్త్ స్కీం ) చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ టి. సిహెచ్. కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. స్వస్ట్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం గుంటూరు నగరంపాలెంలోని సిజిహెచ్ఎస్ వెల్ నెస్ కేంద్రంలో ' ఒమేగా హాస్పిటల్ ' వారి సౌజన్యంతో క్యాన్సర్ పై మహిళలకు అవగాహనా మరియు ఉచిత పరీక్షలు నిర్వహించారు. ప్రారంభోత్సవ సభలో డాక్టర్ టి.సిహెచ్. కోటేశ్వరరావు మాట్లాడుతూ.. ఆధునిక జీవన శైలి, క్రమరహిత ఆహారపు అలవాట్లు, జంక్ ఫుడ్ వినియోగం, కాలుష్యంతో క్యాన్సర్ కేసులు విజ్రంభిస్తున్నాయన్నారు. చిన్న పెద్ద, పేద ధనిక, పల్లెలు, పట్నాలు అనే తేడా లేకుండా క్యాన్సర్ సునామి ప్రమాద ఘంటికలు మొగిస్తుందన్నారు. క్యాన్సర్ భయం రోగి మనసును, శరీరాన్ని, ఆత్మను దెబ్బ తీస్తుందన్నారు. ఈ నేపథ్యంలో క్యాన్సర్ వ్యాధి సోకిన వారికి జీవితం మీద ఆశలు కల్పిస్తూ, వ్యాధి గ్రస్తుల్లో మనో ధైర్యం నింపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. ముఖ్యంగా రోగులకు ఆత్మ నిర్భరత, ఆత్మ స్థైర్యం అందించాలన్నారు. వ్యాధి నివారణ చికిత్సపై అవగాహన పెంచాలన్నారు. కుటుంబం, సమాజం, వైద్యులు క్యాన్సర్ రోగులకు ప్రతి దశ లో జయిస్తాను అనే మనో నిబ్బరం కలిగించాలన్నారు. సరైన కౌన్సిలింగ్ తొ, రోగి మనసు, శరీరం, ఆత్మ కోలుకునే సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. క్యాన్సర్ పట్ల భయాన్ని తొలగించినప్పుడే, రోగి త్వరగా కోలుకోగలడని కోటేశ్వరరావు తెలిపారు. ఒమేగా హాస్పిటల్ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ పి. గీతా రుక్మిణి మాట్లాడుతూ.. ప్రతి మహిళ ఎడాదికొకసారి రొమ్ము, గర్భాశయ పరీక్షలు చేయించు కోవాలని కోరారు. క్యాన్సర్ ముప్పును ముందుగానే గుర్తిస్తే, నివారణ అతి సులభమన్నారు. ముదిరిన క్యాన్సర్ కణితిని తుదముట్టించేందుకు రకరకాల అస్త్రశస్త్రాలతో సంసిద్ధమై ఉన్నామన్నారు. ఉచిత క్యాన్సర్ శిబిరాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం 54 మంది మహిళలకు బ్రెస్ట్, పాప్ స్మియర్ పరీక్షలు నిర్వహించి, క్యాన్సర్ పై అవగాహనా కల్పించారు. మహిళలకు క్యాన్సర్ టెస్టునిర్వహించిన ఒమేగా హాస్పిటల్ టీమ్ కు సిజిహెచ్ఎస్ డాక్టర్స్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిజిహెచ్ఎస్ నర్సింగ్ ఆఫీసర్ హేమా సుందరి, ఫార్మాసిస్టులు అయేషా, సునీల్ సిబ్బంది కె. మురళీ కృష్ణ, రామారావు, మోహన్, వెంకటేశ్వర్లు, మక్బుల్,రత్నరాజు ఒమేగా డాక్టర్లు ఎన్. శుభశ్రీ, వంశీ కృష్ణ మేనేజర్ కె. బాపు రెడ్డి నర్సింగ్ స్టాఫ్ గీతా, దివ్య, దుర్గా భవాని, అలేఖ్య, శేష సాయి పాల్గొన్నారు.

# రైతు లేనిదే రాజకీయం లేదు



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** రైతు లేనిదే రాజకీయమే ఉండదని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమార్ స్వామి స్పష్టం చేశారు. గుంటూరులోని బిజెపి జిల్లా కార్యాలయంలో సోమవారం జోనల్ సమావేశాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కుమార్ స్వామి మాట్లాడుతూ... రాష్ట్రంలోని ప్రతి గ్రామపంచాయతీలో కిసాన్ మోర్చా కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. మండల, జిల్లా స్థాయిల్లో బలమైన కమిటీలు ఏర్పడితేనే రైతుల సమస్యలకు పరిష్కారం సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. రైతుల కోసం పనిచేయడం తన భాగ్యమని పేర్కొన్నారు. కష్టపడి పనిచేసే రైతు నాయకులను భవిష్యత్‌లో జిల్లా, రాష్ట్ర కమిటీల్లోకి తీసుకుంటామని హామీ ఇచ్చారు. జిల్లా బిజెపి అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు మాట్లాడుతూ... రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్ సమర్థుడైన నాయకుడని, ఆయన ఆధ్వర్యంలో కిసాన్ మోర్చా మరింత బలోపేతం అవుతుందనే నమ్మకం వ్యక్తం చేశారు. సీనియర్ నేత కొత్తూరు సుబ్బారావు మాట్లాడుతూ చిగురుపాటి కుమార్ స్వామి అనుభవజ్ఞుడని, ఆయన నాయకత్వంలో మోర్చా గ్రామ స్థాయికి మరింత విస్తరించబోతుందని తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో రైతుల సమస్యలు వినిపించేలా బలమైన కమిటీలు అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, గ్రామపంచాయతీ కమిటీల రాష్ట్ర కన్వీనర్ వై.వి. సుబ్బారావు, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ అనిత, గుంటూరు జిల్లా పార్లమెంటు సంయోజకుడు భీమినేని చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శులు బజరంగ్ రామకృష్ణ, దేసు సత్యనారాయణ, తోట శ్రీనివాసరావు, కుమార్ గౌడ్ పాల్గొన్నారు. అలాగే ఎనిమిది జిల్లాల కిసాన్ మోర్చా అధ్యక్షులు, ఇతర రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరయ్యారు. సమావేశం చివర్లో రైతుల సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయాలు తీసుకున్నారు.

# ప్రై"వేటు"పై రాజీ లేని ప్రజా పోరు : ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి

- ○ అంబేద్కర్ పాదాల సాక్షిగా ఆత్మాహుతికి సిద్ధం
- ○ వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు టిజేఆర్ సుధాకర్‌బాబు
- ○ పెత్తందారులకు వరం - పేదలకు శాపం
- ○ మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్ రెడ్డి



**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్) :** నేటి నవీన సమాజానికి అత్యంత ఆవశ్యకమైన విద్య, వైద్యం రెండూ ప్రభుత్వ ఆధీనంలో ఉంటేనే ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి స్పష్టం చేశారు. అయితే పెత్తందారులకు కొమ్ము కాసే చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రైవేటీకరణ విధానాల ఫలితంగా అవి రెండూ పేదలకు అందని ద్రాక్షలా మారాయని ఆయన ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలతో పాటు అగ్రవర్ణాలకు చెందిన పేదలకు మేలు జరిగే వరకు.. ప్రభుత్వ రంగంలోని వైద్య కళాశాలలను ప్రైవేటు పరం చేయాలనే దుర్మార్గమైన వైఖరిని ప్రభుత్వం విడనాడే వరకు.. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఆదేశాల మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల పక్షాన రాజీ లేని పోరాటం చేస్తూనే ఉంటుందని ఆయన ప్రకటించారు.

వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం గుంటూరు జిల్లా అధ్యక్షుడు గెడ్డేటి సురేంద్ర ఆధ్వర్యంలో మంగళవారం గుంటూరులో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తొలుత లాడ్జి సెంటర్‌లోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద వైసీపీ నేతలు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ఎస్సీలు బైఠాయించి నిరసన గళం విప్పారు. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం నుంచి దళిత ఉద్యమ నిర్మాత బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం వం-కు నిరసన ప్రదర్శన నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలోని పేద కుటుంబాల నుంచి కూడా గొప్ప వైద్యులను తయారు చేయాలని.. పేద ప్రజలందరికీ మెరుగైన వైద్యాన్ని ఉచితంగా అందజేయాలని.. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ సంకల్పించినట్లు వెల్లడించారు. ఆ సంకల్ప సిద్ధిలో భాగంగా ఆయన తన హయాంలో పెద్ద సంఖ్యలో వైద్యులను తయారు చేసి తద్వారా ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలని 8,500 కోట్ల రూపాయల వ్యయంతో రాష్ట్రంలో కొత్తగా 17 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసిన సంగతి అందరికీ తెలిసిందేనని వ్యాఖ్యానించారు. అయితే ఇది సహించలేని చంద్రబాబు వాటిని ప్రైవేటు పరం చేయడం వలన వైద్య కళాశాలలు పూర్తిగా కార్పొరేట్ శక్తుల పరమై రాష్ట్రంలో పేద మెరిట్ విద్యార్థులకు ఎంబీబీఎస్ విద్య కలగానే మిగిలిపోతుందని తెలిపారు. అంతే కాక ప్రభుత్వ కళాశాలల ఏర్పాటు ద్వారా కొన్ని వందల పడకలతో కూడిన ప్రభుత్వ ఆసుపత్రులు వెలిసే అవకాశాన్ని కూడా కోల్పోయినట్లేనని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దీన్ని ఎంత మాత్రం సహించబోమని, ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకునేంత వరకు ఉద్యమిస్తూనే ఉంటామని లేళ్ళ అప్పిరెడ్డి స్పష్టం చేశారు.

వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు టిజేఆర్ సుధాకర్‌బాబు మాట్లాడుతూ, రాజ్యాంగ విలువలు రక్షించాల్సిన కూటమి ప్రభుత్వం నిస్సిగ్గుగా వాటిని భక్షిస్తోందని భగ్గుమన్నారు. మానవ హక్కులు హరిస్తూ.. రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తోందని మండిపడ్డారు. ఫలితంగా వైయస్ జగన్ హయాంలో సంక్షేమాన్ని చవిచూసిన ఎస్సీలు నేటి చంద్రబాబు పాలనలో సంక్షోభంలో కూరుకుపోయారని ఆరోపించారు. నిరు పేదలైన ఎస్సీలు డాక్టర్లు కావడం ఇష్టం లేకే చంద్రబాబు ప్రభుత్వ రంగంలోని వైద్య కళాశాలలను ప్రైవేటు పరం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఆందోళన అంతం కాదిది.. ఆరంభం అని గుర్తుంచుకుని తక్షణమే ప్రైవేటీకరణకు స్వస్తి పలకాలని ఆయన హితవు పలికారు. లేని పక్షంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పాదాల సాక్షిగా ఆత్మాహుతికి సిద్ధమని సుధాకర్‌బాబు ప్రకటించారు.

మాజీ ఎంపీ, విజయవాడ, గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గాల పార్టీ పరిశీలకుడు మోదుగుల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, చంద్రబాబు అనుసరిస్తున్న ప్రైవేటీకరణ విధానాలు పెత్తందారులకు వరం – పేదలకు శాపం అని వ్యాఖ్యానించారు. రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్న చంద్రబాబు వైఖరి చూసి ఎన్టీయార్ విగ్రహాలు కూడా సిగ్గుతో తల దించుకుంటున్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను అడ్డుకోకుండా చోద్యం చూస్తున్న పవన్ కల్యాణ్ "రీల్ హీరో – రియల్ జీరో" అని ఎద్దేవా చేశారు. పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ, పేద విద్యార్థులు ఇంగ్లీష్ మీడియంలో చదవడమే పాపంగా భావించే చంద్రబాబు, వారు డాక్టర్లు కావడం తట్టుకోలేకే ప్రభుత్వ రంగంలో ఉన్న మెడికల్ కళాశాలలను దుర్మార్గంగా ప్రైవేటీకరణ చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెనాలి నియోజకవర్గం సమన్వయకర్త అన్నాబత్తుని శివకుమార్ మాట్లాడుతూ, దేశంలో ఏ పాలకుడైనా పోరాడి మరీ మెడికల్ కాలేజీలు సాధించుకుంటారు కానీ.. ఏపీ ముఖ్యమంత్రి మాత్రం తన హయాంలో ఒక్కటంటే ఒక్క మెడికల్ కాలేజీ కూడా తేలేకపోయారని విమర్శించారు. పైపెచ్చు వైయస్ జగన్ తెచ్చిన కళాశాలలను ప్రైవేటీకరించడం నీతిమాలిన చర్యగా అభివర్ణించారు. తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త వనమా బాల వజ్రబాబు, మంగళగిరి సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి మాట్లాడుతూ, పీపీపీ విధానం అంటూ అన్ని ప్రభుత్వ వ్యవస్థలను ప్రైవేటుకు అమ్ముకోవడం ద్వారా కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాయడమే చంద్రబాబు విజన్ అని మండిపడ్డారు. జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ, పేదవాడు డాక్టర్ కావాలన్న కలని నిజం చేసి, పేదవాడు డబ్బులకు ఇబ్బంది పడకుండా వైద్యం అందాలన్న వైయస్ జగన్ సంకల్పానికి తూట్లు పొడిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పాపతోటి అంబేద్కర్, దూపాటి వంశీ, బోడపాటి కిషోర్, ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి), గేదెల రమేష్, పూనూరి నాగేశ్వరరావు, గులాం రసూల్, మస్తాన్‌వలి, పరిశపోగు శ్రీనివాసరావు, బత్తుల దేవానంద్, మండేపూడి పురుషోత్తం, పానుగంటి చైతన్య, షేక్ రబ్బానీ, పేటేటి నవీన్, గుంటూరు ఈస్ట్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు అంకాల రాజు, మంగళగిరి అధ్యక్షుడు భూషణం, తెనాలి అధ్యక్షుడు అవీష్, తాడికొండ అధ్యక్షుడు రాజు, ప్రత్తిపాడు అధ్యక్షుడు పున్నారావు, ఆలా కిరణ్, రాచకొండ రాజు, కానూరు శశి, దినేష్, ప్రసన్న, మాదాసు భాగ్యారావు, జంగం దాసు తదితరులు పాల్గొన్నారు.

## సమరశీల భావాలతో మెలిగే స్నేహశీలి లేళ్ళ అప్పిరెడ్డి



○ గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్

**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్) :** గుంటూరు జిల్లా రాజకీయాల గురించి ఎప్పుడు, ఎక్కడ ప్రస్తావన వచ్చినా ప్రముఖంగా వినిపించే పేరు లేళ్ళ అప్పిరెడ్డి అని గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్ వెల్లడించారు. వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య నేతృత్వంలో శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి జన్మదిన వారోత్సవాలు గుంటూరులో ఘనంగా మొదలయ్యాయి. ఈ సందర్భంగా విద్యార్థి విభాగం జిల్లా సంయుక్త కార్యదర్శి దర్శనపు కిరణ్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక గుండారావు పేటలో పేద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న బందా రవీంద్రనాథ్ మాట్లాడుతూ రాజకీయంగా లేళ్ళ అప్పిరెడ్డి ఆలోచనలు ఎప్పుడూ ఎంతో ఉన్నతంగా ఉంటాయని తెలిపారు. సమరశీల భావాలతో మెలిగే స్నేహ శీలిగా ఆయనను అభివర్ణించారు. విశాల దృక్పధంతో విలక్షణ శైలితో రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన లేళ్ళ అప్పిరెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలన్న ఆకాంక్షను బందా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం నేతలు విఠల్, వినోద్, గంటి, రవి, జగదీష్, బాజి, కరీం, రాజేష్, అజయ్, సాజిద్, వినోద్, రూబి, ఫజల్ తదితరులు పాల్గొన్నారు.

## సినిమాటిక్కెట్ల రేటు పెంపు చర్య సహేతుకమా?



**తెనాలి, (జర్నలిస్ట్ ఫైల్):** కన్నడ భాషలో చిత్రీకరించిన 'కాంతర' సినిమా టికెట్ రేట్లు తెలుగు రాష్ట్రాల్లో పెంచడం ప్రేక్షకుల వ్యతిరేక చర్యగా రెండు ప్రభుత్వాలు పరిగణలోకి తీసుకోవాలని 'మా–ఏపీ' వ్యవస్థాపకులు,సినీ దర్శకుడు దిలీప్ రాజా పేర్కొన్నారు. పేర్కొన్నారుస్థానిక మా–ఏపి కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో దిలీప్ రాజ మాట్లాడుతూ ప్రభుత్వానికి సానుభూతి ఉంటె పన్ను రాయితి ఇవ్వాలిగాని టికెట్లు రేట్లు పెంచి ప్రేక్షకుల మెడలో గుదిబండను వేయడం సముచితం కాదన్నారు. టికెట్ ధరల పెంపు అంశాన్ని హైదరాబాద్ హైకోర్టు సీరియస్ గా పరిగణించిన నేపథ్యంలో ప్రభుత్వాలుకూడ సహేతుక నిర్ణయం తీసుకోవలసిందిగా దిలీప్ రాజా తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలకు మనవి చేశారు. రాష్ట్రంలో తీసిన తెలుగు సినిమాలకు ఈ బంపర్ ఆఫర్ వర్తించకపోవడం దురదృష్టకరమని చెప్పారు. సినిమా నచ్చితే ప్రేక్షకులు థియేటర్లకు 'క్యూ' కడతారని,రేట్లు పెంచితే దోపిడీ అవుతుందని దిలీప్ రాజా వ్యాఖ్యానించారు. 'కాంతార'తెలుగు డబ్బింగ్ సినిమా బయ్యర్ల జేబులు నింపడం అవసరమా? వినోదాన్ని బ్రతికిస్తున్న తెలుగు ప్రేక్షకుడిపై అధికభారం తొలగించడం అవసరమా? ప్రభుత్వమే విజ్ఞతతో నిర్ణయం తీసుకోవలసిందిగా ఆయన కోరారు. ఆంధ్రాలో సినిమాలు తీసే నిర్మాణ సంస్థలకు ప్రభుత్వం అందిస్తున్న ఫలాలు రాష్ట్ర విభజన అనంతరం ఒక్క నిర్మాణ సంస్థకు దశాబ్ద కాలంగా ఎలాంటి రాయతీలు ఇవ్వకపోవటం చూస్తుంటే ఆంధ్రలో సినీపరిశ్రమ అభివృద్ధి కోసం ప్రభుత్వ చిత్తశుద్ధిని ప్రశ్నించడం మినహా చేయగలిగింది ఏమీ లేదని ఆయన నిస్సహాయత వ్యక్తంచేశారు.

## అష్టమి.. నవమి కలిసిన వేళ మహాదుర్గా, మహాకాళీగా అమ్మకు విశేషపూజలు



**తెనాలి,(జర్నలిస్ట్ ఫైల్)** దుష్ట శిక్షణకు అమ్మవారు సమాయుత్త మవుతున్న, క్రమంలో దసరా మహోత్సవాలలో భాగంగా అమ్మవారు పలు ఆలయాల్లో, అ-ష్టమి, నవమి ఘడియలలో శ్రీ దుర్గా దేవి, మహాకాళీ అలంకారంలో భక్తులచె పూజలందుకున్నారు.

అక్టోబర్ రెండవ తేదీ వరకు కొనసాగే దసరా మహోత్సవాలు భాగంగా మంగళవారం అమ్మవారు వివిధ కూడళ్ళలోని ఆలయాల్లో మహా దుర్గాదేవి అలంకారంలో పూజలు అందుకున్నారు. రామలింగేశ్వరపేట దేవి గుడి సెంటర్ శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో అమ్మవారు మహాకాళి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. గంగానమ్మపేటలోని రామేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీ దుర్గాదేవిగా పూజలు అందుకున్నారు. గంగానమ్మపేట రజకచెరువు సమీపంలో గల శ్రీ కామాక్షమ్మ దేవాలయంలో దసరా ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి దుర్గాష్టమి సందర్భంగా అమ్మవారు మహాదుర్గాదేవిగా పూజలు అందుకున్నారు. అమ్మవారికి గాజులతో విశేష అలంకారం చేశారు. కుంకుమార్చన పూజలు ఘనంగా నిర్వహించారు.

బోస్ రోడ్ లో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శ్రీ వాసవి మాత దుర్గాదేవిగా పూజలందుకొనగా, రాజరాజేశ్వరి అమ్మవారు శ్రీ చండీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు , అదే ప్రాంగణంలోని శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వారు శ్రీకృష్ణ అవతారంలో భక్తులచె పూజలు అందుకున్నారు. బాలాజీ రావు పేట కటేవరం శివారు, అయ్యప్పపురంలో వేంచేసియున్న ప్రధాన అయ్యప్ప దేవాలయంలో కొలువై ఉన్న అష్టభుజ దుర్గాదేవి అమ్మవారు, భక్తుల అభీష్టాలు నెరవేర్చే కనకదుర్గమ్మగా పూజలు అందుకున్నారు. అదేవిధంగా ఆలయ ప్రాంగణంలో శ్రీ లలితా సహస్రనామాలతో కుంకుమార్చన పూజలు విశేషంగా నిర్వహించారు. మహిళా భక్తులు కుంకుమ పూజలలో పాల్గొని తమ భక్తీ ప్రపత్తులను చాటుకున్నారు. వివిధ దేవాలయాల్లో సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. విశేష విద్యుద్దీప అలంకారములతో అమ్మవారి ఆలయాలు ఆధ్యాత్మిక శోభతొ అలారారుతున్నాయి.

INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక చందాదారులుగా చేరాలని అనుకుంటున్నారా?
అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
సర్క్యులేషన్ మేనేజర్
76 61 80 59 68

## విశ్రాంత జీవితం ఆదర్శప్రాయం కావాలి



○ జిఎస్టి అప్పీల్స్ కమిషనర్ అరుణ్ రిచర్డ్

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):**ఉద్యోగ విరమణ అనంతరం విశ్రాంతి తీసుకుంటూ ఇంట్లో కూర్చోవడం కాదని, పది మందికి మేలు చేసే సమాజ సేవా కార్యక్రమాల వైపు దృష్టి మరల్చాలని సెంట్రల్ జిఎస్టి అప్పీల్స్ కమిషనర్ అరుణ్ రిచర్డ్ అన్నారు. మంగళవారం రింగ్ రోడ్ లోని కస్టమ్స్, జిఎస్టి అప్పీల్స్ కమిషనర్ కార్యాలయంలో సూపరింటెండెంట్ చంద్రహాస్ రిటైర్మెంట్ ఫంక్షన్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. విధి నిర్వహణ ద్వారా విశేష సేవలందించిన ఉద్యోగులు ఉద్యోగ విరమణ జీవితాన్ని ఆదర్శంగా మలచుకోవాలని సూచించారు. పదవీ విరమణ కాలం నూతన జీవితానికి, ఉన్నత ఆశయాలకు నాంది కావాలన్నారు. ఉద్యోగ విరమణ చేసిన చంద్రహాస్ మాట్లాడుతూ.. క్రమశిక్షణ, నైతిక విలువలు వున్నప్పుడే ఏ ఉద్యోగి కైనా గుర్తింపు లభిస్తుందన్నారు. అనంతరం చంద్రహాస్ ను కమిషనర్, ఉద్యోగులు, పెన్షనర్స్ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జి ఎస్ టి అసిస్టెంట్ కమిషనర్లు సంతోష్, ఎం. నాగరాజు, వి. వెంకటేశ్వర రావు, బి. రవికుమార్, మిక్కిలినేని శ్రీనివాస్ పెన్షనర్స్ సంఘం నాయకులు టి. వివేకానంద, గద్దె తిలక్, బి. రాజేశ్వరరావు, పి.వి. సత్యనారాయణ, గుమ్మడి సీతారామయ్యచౌదరి, పి. కోటేశ్వరరావు, ఎన్. ఎస్. నగేష్‌బాబు తదితరులు

## అక్టోబర్ 2న సచివాలయ ఉద్యోగుల బెజవాడ మార్చ్



**విజయవాడ (జర్నలిస్ట్ ఫైల్):**తమ సమస్యలను వారం రోజుల్లోగా ప్రభుత్వం పరిష్కరించకపోతే, అక్టోబర్ 10న లక్ష మంది సచివాలయ ఉద్యోగులతో బెజవాడ మార్చ్ నిర్వహిస్తామని ఉద్యోగుల ఐక్యవేదిక కన్వీనర్ షేక్ అబ్దుల్ రజాక్ మంగళవారం తెలిపారు. ఉద్యోగులను వాలంటీర్ విధుల నుంచి తప్పించి, పదోన్నతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు చెప్పారు. గత కొద్ది రోజులుగా వివిధ రూపాల్లో ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

## తొమ్మిదో రోజుకు చేరుకున్న దసరా మహోత్సవాలు

○ "దుర్గామాత గా దర్శనమిచ్చిన జగన్మాత"



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):**దసరా మహోత్సవాలు తొమ్మిదో రోజుకి చేరుకున్నాయి..మంగళవారం నాడు అమ్మవారు శ్రీ దుర్గా దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. దుర్గాదేవి అలంకరణలో ఉన్న అమ్మను దర్శించుకునేందుకు భక్తులు తండోపతండాలుగా ఆలయాలకు తరలి వెళ్తున్నారు. ఇంద్రకీలాద్రి తో సహా రాష్ట్ర వ్యాప్తంగా అమ్మవారి క్షేత్రాలు జై దుర్గా జై జై దుర్గ అన్న నామస్మరణతో మారుమోగుతున్నాయి.

**శ్రీ దుర్గా దేవి అలంకారం విశిష్టత**

అమ్మవారి అలంకార దర్శనం కేవలం భక్తి పరంగా మాత్రమే కాక, పురాణాలు, ఆధ్యాత్మికత, సాంప్రదాయం కలగలిసి ఉన్న ఒక దివ్య అనుభూతిగా నిలుస్తోంది.

పురాణాల ప్రకారం మహిషాసురుడు అనే రాక్షసాధిపతి దుర్మార్గాలను అరికట్టడానికి సకల దేవతలు తమ తమ శక్తులను సమ్మిళితం చేశారు. లిఆ దివ్యశక్తి రూపమే దుర్గామాత. దేవతలందరూ ఆయుధాలతో పాటు ప్రత్యేక ఆభరణాలను, వస్త్రములను కూడా అమ్మవారికి సమర్పించారని శాస్త్రాలు చెబుతున్నాయి. ఇంద్రుడు సమర్పించిన మకుటం విజయానికి ప్రతీక.

చంద్రుడు ప్రసాదించిన చంద్రకళ శాంతి, కాంతి సంకేతం.

వరుణుడు ఇచ్చిన కంకణాలు శక్తి ప్రవాహాన్ని సూచిస్తాయి.

హిమవంతుడు సమర్పించిన వస్త్రములు పవిత్రతను ప్రతిబింబిస్తాయి.

కుబేరుడు ఇచ్చిన రత్నాభరణాలు సంపద, సౌభాగ్యాలను సూచిస్తాయి.

ఈ అలంకారాలన్నీ దుర్గామాత దివ్య కాంతిని మరింతగా ఉత్తేజితం చేయగా, భక్తుల దృష్టిలో అమ్మవారు కేవలం యుద్ధ దేవత మాత్రమే కాక, సౌందర్యం, శక్తి, సంపద, శాంతి, విజయం అన్నీ కలిసిన జగన్మాతగా నిలిచారు.

దుర్గామాత అలంకారం విశిష్టత కేవలం దేవతా సౌందర్యాన్ని ఆరాధించడం కాదు. ప్రతి ఆభరణం, ప్రతి వస్త్రం, ప్రతి అలంకారం ఒక లోతైన బోధను అందిస్తుంది. ధర్మాన్ని రక్షించేది, చెడును సంహరించేది, సద్గుణాలను అలంకరించేది, భక్తులకు ధైర్యం ప్రసాదించేది దుర్గామాతే అన్న సందేశాన్ని ఈ నవరాత్రి ఉత్సవాలు ప్రతిధ్వనిస్తున్నాయి.

ప్రతిరోజూ కొత్త అలంకారంలో దర్శనమిస్తూ దుర్గామాత భక్తుల హృదయాలలో ఆధ్యాత్మిక జ్యోతి వెలిగిస్తుండటం ఈ శరన్నవరాత్రి ఉత్సవాలకు ప్రత్యేక మహిమను తీసుకొచ్చింది.

## పింఛన్ పంపిణీలో ఆలస్యం వద్దు

**విజయవాడ (జర్నలిస్ట్ ఫైల్):** గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్యవేదిక ఏపీ విడబ్ల్యూఎస్ ఈ జేఏసి రాష్ట్ర కమిటీ కీలక ప్రకటన విడుదల చేసింది. సామాజిక పింఛన్ పంపిణీలో ఎటువంటి ఆలస్యం లేకుండా ప్రతి ఉద్యోగి ఉదయం 7 గంటల నుంచి లబ్ధిదారుల ఇంటివద్దకు చేరుకుని పింఛన్ అందించాలని సూచించింది. పింఛన్ పంపిణీ సక్రమంగా జరగడం ద్వారా ఉద్యోగుల సమస్యల పరిష్కార పోరాటం మరింత బలంగా ముందుకు సాగుతుంది. అలాగే, లబ్ధిదారులకు అసౌకర్యం రాకుండా చూసుకోవడం, ఉద్యోగులపై కొత్త సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవడం అత్యవసరం అని కమిటీ పేర్కొంది:

# విద్యార్థులను భావి భారత పౌరులుగా చేయటంలో టీచర్స్ పాత్ర కీలకం

- ○ ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువగా చదివేది పేద పిల్లలే
- ○ మెగా డీఎస్సీలో 50 శాతం ఉద్యోగాలు ఎస్ & ఎస్ పబ్లికేషన్స్ సొంతం
- ○ సింప్లీ సిటింగ్... మంత్లీ టేకింగ్ లా ఉపాధ్యాయులు ఉండకూడదు
- ○ ఒక మంచి ఉపాధ్యాయుడు ఒక తరం భవితవ్యాన్ని మార్చగలడు
- ○ సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థ సారథి



**విజయవాడ (జర్నలిస్ట్ ఫైల్):**సమాజంలో ఉత్తమ పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారధి చెప్పారు. మంగళవారం నగరంలోని ఎస్ ఎస్ కన్వెన్షన్ హాలులో ఎస్ & ఎస్ పబ్లికేషన్స్ ఆధ్వర్యంలో మెగా డీఎస్సీ–2025 సక్సెస్ మీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ విజయోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మంత్రి కొలుసు పార్థసారధి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారధి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో డీఎస్సీ అంటే అందని ద్రాక్ష పండులా ఉండేదని దానిని అందేలా చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు దక్కుతుందన్నారు. మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలో 16 వేల టీచర్ పోస్టులను సకాలంలో పారదర్శకంగా భర్తీ చేశారన్నారు. ఇందులో ఎక్కువగా ఎంపికైన వారు పేద కుటుంబాల నుంచి వచ్చిన వారై ఉంటారని నేను భావిస్తున్నానన్నారు. డీఎస్సీ లో ఉద్యోగం సాధించిన వారు ఎంతో బాధ్యతాయుతంగా ప్రభుత్వ స్కూల్స్ కు వచ్చే పేద విద్యార్థుల పిల్లలకు గుర్తుండే విధంగా విద్యా బుద్దులు నేర్పించాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు.. స్కూల్లో పాఠాలు నేర్పించడం ఎంతో కష్ట సాధ్యమైన విషయం అని పాఠాలు చెప్పే వ్యక్తి కంటే విద్యార్థుల బ్రెయిన్స్ పది రెట్లు ఎక్కువుగా పనిచేస్తామని తెలిపారు. అలాంటి పిల్లలను సక్రమమైన దారిలో పెట్టి విద్యాబుద్దులు నేర్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందన్నారు. స్వర్ణాంధ్ర 2047 కు ప్రపంచంలో భారతదేశం నెంబర్ వన్ లాగా ఉండేలాగా విద్యార్థులను టీచర్ లు సన్నద్ధం చేయాలని పేర్కొన్నారు.

ఒకప్పుడు టీచర్ లు అంటే ఒక విధమైన భయం, గౌరవం ఉండేదని నేడు టీచర్ లు అంటే పరిస్థితి ఎలా ఉందో మనందరం చూస్తూనే ఉన్నామన్నారు. ఉపాధ్యాయ వృత్తి పట్ల ఉన్న గౌరవం విద్యార్థుల్లో కొంత తగ్గిందని, ఇది సమాజానికి ఆరోగ్యకరం కాదన్నారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత అధ్యాపకులపై ఉందని తెలిపారు. ఎప్పుడైతే ఉపాధ్యాయులు తమ వృత్తిని కేవలం ఉద్యోగంగా కాకుండా, సేవగా భావించి అంకితభావంతో పనిచేస్తారో అప్పుడే విద్యార్థులు వారిని ఎంతో గౌరవిస్తారన్నారు. ఆలా కాకుండా సింప్లి సిటింగ్ అండ్ మంత్లీ టేకింగ్ లా ఉంటే వారికి సమాజంలో అంత గౌరవం ఉండదని తెలిపారు. నేడు ప్రభుత్వ పాఠశాలల్లో 95 శాతం పేదవర్గాల పిల్లలే చదువుకుంటున్నారని అన్నారు. ఆ పిల్లల భవిష్యత్తు వారి తల్లితండులను కూడా తెలియదని వారికి తెలిసిందల్లా మా పిల్లవాడు బాగా చదువుకుని పట్టణంలో మంచి ఉద్యోగం చేసుకోవాలని ఆశిస్తారన్నారు. ఒకప్పుడు తమ పిల్లలు ఇంజినీర్లు, డాక్టర్లు కావాలని తల్లిదండ్రులు కోరుకునేవారని, ఇప్పుడు ఐఏఎస్, ఐపిఎస్ కావాలని కోరుకుంటున్నారన్నారు. స్కూల్ దశలోనే విద్యార్థులకు మంచి పునాది వేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తుందని అందుకు నిదర్శనం మంత్రి నారా లోకేష్ విద్యా శాఖ మంత్రిగా బాధ్యతలు ఎన్నుకోవడమే అని తెలుసుకోవాలన్నారు. సూపర్ 6 లో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మెగా డీఎస్సీ పై మొదటి సంతకం పెట్టారన్నారు. మెగా డీఎస్సీ పూర్తి కాకుండా ఋషులు యజ్ఞాలు చేస్తుంటే రాక్షసులు ఆ యజ్ఞాలను పాడుచేసే విధంగా డీఎస్సీ పూర్తి కాకుండా ఉండడానికి ఎన్నో కేసులు వేశారన్నారు. అయినా మంత్రి నారా లోకేష్ అనుకున్న విధంగా మెగా డీఎస్సీ ని పూర్తి చేయడం గొప్ప విషయం అన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతీ పిల్లవాడు చదువుకోవాలని ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో 67 లక్షల మంది పిల్లలకు తల్లికి వందనం అందించారన్నారు. గతంలో ఇంటికి ఒకరికి ఇస్తే నేడు ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుకుంటుంటే అంత మంది పిల్లలకు అందించిన ఘనత ముఖ్యమంత్రి కే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో చదువుకుంటున్న యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నైపుణ్య శిక్షణ అందించడంతో పాటు 20 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు పెట్టుబడిదారులకు రాష్ట్రంలో అవకాశాలు కల్పిస్తున్నారన్నారు. అమరావతి నగరాన్ని అమెరికాలో సిలికాన్ వ్యాలీ లాగా క్వాంటం వ్యాలీ లా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు బాధ్యత తీసుకుని విద్యార్థులకు పాఠాలు నేర్పించటంలో సఫలీకృతం కావాలని కోరారు. మెగా డీఎస్సీలో 50 శాతం ఉద్యోగాలు సాధించడంలో ఎస్ & ఎస్ పబ్లికేషన్స్ కృషి అనితర సాధ్యం అన్నారు. లాభా పేక్ష లేకుండా ఈ సంస్థను నిర్వహించడం చాలా గొప్పవిషయం అని మంత్రి కొలుసు పార్థసారధి తెలియజేసారు. ఎస్ & ఎస్ పబ్లికేషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ మాకం శేషావలి మాట్లాడుతూ రాష్ట్రంలో మెగా డీఎస్సీ లో 50 శాతం కంటే పైన ఉద్యోగాలు సాధించడం మా సంస్థ పురోభివృద్ధికి నిదర్శనం అన్నారు. అంతే కాకుండా మా సంస్థ నుంచి రాష్ట్రంలో మొదటి ర్యాంకు సాధించి ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం మా సంస్థకు గర్వకారణం అని తెలిపారు. ఎన్నో రాష్ట్రస్థాయి ర్యాంకు లను స్వంతం చేసుకుని మా సంస్థ గౌరవాన్ని ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులు కాపాడారన్నారు.

మెగా డీఎస్సీలో రాష్ట్ర స్థాయి మొదటి ర్యాంకు పొందిన శ్రీకాకుళం జిల్లా కు చెందిన శేషాద్రి నాయుడు, విత్తనాల వంశీ కృష్ణలకు రూ. 50,000 చెక్ లను మంత్రి పార్థసారధి అందించారు. అదేవిధంగా ఎస్ & ఎస్ పబ్లికేషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ మాకం శేషావలి కుటుంబాన్ని మంత్రి పార్థసారధి సత్కరించారు. కార్యక్రమంలో లో మాజీ శాసనమండలి సభ్యులు కె. లక్ష్మణ రావు, కే. శ్రీనివాస్, ఐపీఎస్, సైకాలజిస్ట్ నాగేశ్వరరావు, అంగలూరు డైట్

# ఆటో డ్రైవర్లకు ఆర్థిక భరోసా కల్పించిన చంద్రన్న

○ ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అహ్మద్



**మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్):**కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేసిందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అహ్మద్ అన్నారు. మంగళవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఎన్నికల ముందు చెప్పిన ప్రతి హామీని అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు గారిదని అన్నారు. 15 నెలల పాలనలోనే అన్ని సంక్షేమ పథకాలను అమలు చేశాం. యువగళం పాదయాత్ర ద్వారా ప్రజా సమస్యలను విన్న మంత్రి నారా లోకేష్ నేడు చెప్పిన ప్రకారం ఆటో డ్రైవర్లకు అండగా నిలిచారు. గ్రీన్ ట్యాక్స్ తగ్గించి లారీ డ్రైవర్లకు ఆర్థిక భరోసానిచ్చారు. నేడు ఆటో కార్మికులకు రూ. 15 వేలు అందజేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ పథకం అమలుకు రూ. 435 కోట్లు కూటమి ప్రభుత్వం కేటాయించింది. అక్టోబర్ 4 న సుమారు 2.90 లక్షల మంది ఆటో డ్రైవర్లకు రూ. 15 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేయబోతున్నాం. ఆటో డ్రైవర్లను ఆర్థికంగా ఆదుకునేందుకే ఈ పథకానికి సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారు. గత వైసీపీ ప్రభుత్వంలో కార్మికులను, కర్షకులను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారు. జగన్ హయాంలో ఆటో డ్రైవర్లను వేధించుకుతిన్నారు. గ్రీన్ ట్యాక్స్ పేరుతో లారీ డ్రైవర్ల నుంచి వందల కోట్లు దోచుకున్నారు. ఆటో డ్రైవర్లు రోడ్డెక్కాలంటే భయపడే పరిస్థితులు జగన్ రెడ్డి పాలనలో చూశాం. పోలీసుల వేధింపులు, వైసీపీ నాయకుల బెదిరింపులతో ఆటో డ్రైవర్లు అనేక ఇబ్బంది పడ్డారు. నేడు ఆటో డ్రైవర్లు సురక్షితంగా జీవనం సాగిస్తున్నారు. ఎక్కడా పోలీసుల వేధింపులు లేవు. ఆటో డ్రైవర్లపై అత్యధిక ట్యాక్సులు విధించి ఇబ్బందులు పెట్టే చర్యలు లేవు. రూ. 1400 కోట్లు ఖర్చు చేసి రాష్ట్ర వ్యాప్తంగా గుంతలు పడ్డ రహదారులను బాగు చేశాం. ఉచిత బస్సు పథకం ద్వారా మహిళలకు అండగా నిలిచాం. ఆగస్టు 15న ప్రారంభించిన స్త్రీ శక్తి పథకం ద్వారా ఇప్పటివరకు 8.85 కోట్ల మంది మహిళలు ఉచితంగా బస్సు ప్రయాణం చేశారు. సుమారు రూ. 300 కోట్లకు పైగా మహిళలు ఈ ఉచిత బస్సు పథకం ద్వారా లబ్ధి పొందారు. ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం, లారీ డ్రైవర్లకు గ్రీన్ ట్యాక్స్ తగ్గింపుతో కూటమి ప్రభుత్వం కార్మికుల ప్రభుత్వమని నిరూపితమైంది. కార్మికుల పిల్లలు చదువుకోవాలనే లక్ష్యంతో తల్లికి వందనం ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి అందజేశాం. నిరుద్యోగులకు అండగా నిలిచేలా 16,347 డీఎస్సీ పోస్టులను ఏడాదిలోనే మంత్రి నారా లోకేష్ భర్తీ చేశారు. రూ. 3 వేలు ఉన్న పెన్షన్ ను రూ. 4 వేలు చేసి పేద ప్రజలను ఆదుకున్న ప్రభుత్వం మాది. అక్టోబర్ 4న ఆటో డ్రైవర్లకు పండుగ రోజు. సీఎం చంద్రబాబు ఆటో డ్రైవర్లకు దసరా కానుకగా రూ. 435 కోట్లు అందజేస్తున్నారు. ఆటో డ్రైవర్లకు గత ప్రభుత్వంలో మాదిరి అరకొరగా కాకుండా ప్రతి ఒక్కరికి అందజేసే విధంగా ఈ పథకాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేస్తోంది. దేశంలో ఎక్కడా ఏ రాష్ట్రం కూడా రూ. 15 వేలు ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయంగా ఏ ప్రభుత్వం ఇవ్వడం లేదు. కేవలం సీఎం చంద్రబాబు ఆటో డ్రైవర్లకు ఆర్థికంగా అండగా నిలవాలనే రూ. 15 వేలు ఇస్తున్నారు. రాష్ట్రంలో కార్మిక కర్షక ప్రభుత్వం కొనసాగుతుంది. అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోరే సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారు. ఇప్పటికే రూ. 11 లక్షల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొచ్చి... 4.5 లక్షల ఉద్యోగాలు కల్పించారు.

## గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్యవేదిక



**మోపిదేవి(జర్నలిస్ట్ ఫైల్):**కృష్ణానది వరదల్లో నీట మునిగిన ఇళ్లకు సంబంధించిన బాధిత కుటుంబాలకు బియ్యం,నిత్యవసర వస్తువులు అందజేసి వారిని ఆదుకోవాలని ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు అధికారులు కోరారు. మోపిదేవి మండలం, కొత్తపాలెం ఎస్సీ కాలనీలో వరద బాధితులను మంగళవారం సురేష్ బాబు కలసి పరామర్శించారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ కొత్తపాలెం ఎస్సీ వాడలో 40 పైగా కుటుంబాలకు చెందిన ఇళ్ళు రెండు రోజులుగా నీటిలో మునిగి ఉన్నాయని అన్నారు. భాధిత కుటుంబాలకు తాత్కాలిక పరావాసం కల్పించడంతోపాటు,బియ్యం,ఇతర నిత్యావసర సరుకులను అందజేయాలని కోరారు. ఈ మేరకు సంభందిత అధికారులతో మాట్లాడినట్లు సురేష్ బాబు తెలిపారు. వరద ప్రభావ ప్రాంతాలకు చెందిన ప్రజలు భద్రత దృష్ట్యా ప్రజాప్రతినిధులు,అధికారులు ఇచ్చే సూచనలను తప్పక పాటించాలని సురేష్ బాబు పేర్కొన్నారు. బాధితులకు చేయూత ఇవ్వటానికి దాతలు,స్వచ్ఛంద సంస్థలు చొరవ చూపాలని కోరారు.

# స్వీయ పరిశీలన, స్వీయ అభివృద్ధికి ప్రతీక!

- ○ విజ్ఞాన్ లో ఉత్కంఠంగా సాగుతున్న చదరంగా పోటీ
- ○ కైకలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్
- ○ నేటితో ముగియనున్న 62వ నేషనల్ చెస్ చాంపియన్‌షిప్ పోటీలు





**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్)** చదరంగం అనేది స్వీయపరిశీలన, స్వీయ అభివృద్ధికి ప్రతీకగా నిలుస్తుందని కైకలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ అన్నారు. ఆలిండియా చెస్ ఫెడరేషన్ విభాగంలోని ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సహకారంతో గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో "62వ నేషనల్ చెస్ చాంపియన్‌షిప్ పోటీలు" ఘనంగా కొనసాగుతున్నాయి. పదో రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కైకలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ ముందుగా ఒక ఎత్తు వేసి ఆటను ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కైకలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ చదరంగం ఆడటం వల్ల మన మెదడును పదును పెట్టుకోవడంతో పాటు సమస్య పరిష్కారంలో తక్షణ నిర్ణయాలు తీసుకోవడం, ముందుగానే ప్రత్యర్థి ఆలోచనలను అంచనా వేయడం, అనుకోని పరిస్థితుల్లో ప్రశాంతంగా ఆలోచించడం వంటి గుణాలు మనలో పెరుగుతాయన్నారు. ఈ ఆట మనకు 'ఒక కదలికకు పది ఫలితాలు' అనే దృక్పథాన్ని నేర్పుతుందన్నారు. మనకు మనమే సవాలు విసరుకోవడం, ప్రతిదాన్ని కొత్త కోణంలో చూడటం, ఎప్పటికప్పుడు మెరుగవ్వడం.... ఈ ఆటలో నిజమైన విజయానికి మార్గమన్నారు. అందుకే చదరంగాన్ని బ్రెయిన్ గేమ్ అని కూడా అంటారని పేర్కొన్నారు. చదరంగం ఆటకు ప్రత్యేకత ఏమిటంటే, ఎవరితోనూ పోల్చుకునే అవసరం లేదు. ప్రతి ఆటగాడు తనకంటూ ప్రత్యేకమైన శైలి, తనదైన ఆలోచన విధానం కలిగి ఉంటాడని తెలియజేసారు. "ఎవరితో పోల్చుకోవాల్సిన అవసరం లేదు, కానీ మనలోని ప్రతిభను పదును పెట్టుకోవాలి" ఇదే చదరంగం ఇచ్చే అసలు సందేశమన్నారు. ఈ ఆటలో నిజమైన విజయమంటే ప్రత్యర్థిని ఓడించడం మాత్రమే కాదని, మనలోని ఆలోచనా శక్తిని పెంచుకోవడమేనని అభిప్రాయపడ్డారు. చదరంగ బోర్డు ఒక ఆలోచనల రంగస్థలం, ప్రతి కదలిక ఒక సవాలు, ప్రతి నడక ఒక పాఠమన్నారు. చదరంగం ఆడినవారు ఏ రంగంలోనైనా స్పష్టమైన నిర్ణయాలు తీసుకోవడంలో, ప్రతికూలతలను ఎదుర్కొనే ధైర్యంలో, కొత్త మార్గాలు అన్వేషించే తత్వంలో ముందుంటారని పేర్కొన్నారు. ఇలాంటి విలువైన ఆటను చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరూ నేర్చుకోవాలన్నారు. మన మెదడును పదును పెట్టే చదరంగం మన రోజువారీ జీవితంలో కొత్త వెలుగులు నింపగలదని ఆశాభావం వ్యక్తం చేశారు.

**ప్రతి కదలికలో అప్రమత్తత అవసరం : ఏపీ నుంచి మొట్టమొదటి ఇంటర్నేషనల్ మాస్టర్ లంకా రవి**

చదరంగం అనేది ఒక మేధో క్రీడ మాత్రమే కాకుండా, అనేక గుణాలను, అనేక నైపుణ్యాలను నేర్పే వేదికని ఏపీ నుంచి మొట్టమొదటి ఇంటర్నేషనల్ మాస్టర్ లంకా రవి అన్నారు. ఇందులో అన్ని విషయాలపై దృష్టి కేంద్రీకరించడం, ఏకాగ్రతను పెంచుకోవడం అత్యంత అవసరమన్నారు. ఒక్క తప్పిదం చేసినా ఆట ఫలితంపై ప్రభావం చూపుతుంది కాబట్టి.. ఆటగాడు ప్రతి కదలికలో అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. చదరంగం ఆడటం వలన వ్యూహాత్మక ఆలోచన, సహనం, శీఘ్ర నిర్ణయ సామర్థ్యం, సమస్యల పరిష్కార నైపుణ్యం వంటి లక్షణాలు ఆటగాడిలో సహజంగానే పెరుగుతాయన్నారు. ఈసారి జరుగుతున్న టోర్నమెంట్‌లో ఆటగాళ్లకు ఒక గొప్ప అవకాశమని, టాప్ సీడ్స్‌తో ఆడే అవకాశం వారికి దక్కడం చాలా గొప్ప విషయంగా చెప్పాలన్నారు. వారిని ఎదుర్కోవడం అంటే కేవలం ఆట ఆడటం మాత్రమే కాదు, వారి వ్యూహాలను నేర్చుకోవడం, అనుభవాన్ని సంపాదించడం, తమ ఆలోచనలకు కొత్త కోణాలు తెచ్చుకోవడమని అభిప్రాయపడ్డారు. టాప్ సీడ్స్‌ను ఎదుర్కొనే ఈ అవకాశం ఆటగాళ్ల కెరీర్‌లో ఒక మలుపుగా మారుతుందన్నారు. వారితో పోటీ పడటం ద్వారా, ఆటగాళ్లు తమ ప్రతిభను పరీక్షించుకోవచ్చు. అదే సమయంలో, "వారినుంచి నేర్చుకోవడం కూడా ఒక గెలుపు" అనే అనుభవాన్ని పొందవచ్చునని తెలియజేసారు. చదరంగం ఒక ఆట మాత్రమే కాదు, అది ఒక జీవన పాఠమని, ఏ ఆటగాడికైనా ఇలాంటి వేదికలు మహా అవకాశాలు, ఎందుకంటే ఇవే భవిష్యత్తులో మిమ్మల్ని ఉన్నత స్థాయిలకు తీసుకెళ్లే మెట్లు అని వెల్లడించారు. క్రీడాకారులకు ఎల్లప్పుడు "ఇంకా నేర్చుకోవాలి" అనే తపన ఉండాలన్నారు. ప్రతి గేమ్ ఒక కొత్త అనుభవం, ప్రతి తప్పు ఒక కొత్త పాఠమని, క్రీడాకారులు ఎప్పుడూ సంతృప్తి చెందకుండా, మరింత నేర్చుకోవాలనే ప్రయత్నం చేయాలన్నారు. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. 62వ నేషనల్ చెస్ చాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొంటున్న వివిధ రాష్ట్రాలు, ఇతర బోర్డులకు చెందిన క్రీడాకారులతో ఫోటోలు దిగారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు పాల్గొన్నారు.

**62వ జాతీయ చెస్ చాంపియన్‌షిప్ - రౌండ్ 9 ఫలితాలు**

గుంటూరులోని విజ్ఞాన్ యూనివర్సిటీ వేదికగా ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న 62వ జాతీయ చెస్ చాంపియన్‌షిప్ తొమ్మిదో రౌండ్‌లో సంచలనాలు చోటుచేసుకున్నాయి. ముగ్గురు గ్రాండ్‌మాస్టర్లు, మాజీ జాతీయ చాంపియన్లు అంతా ఇంటర్నేషనల్ మాస్టర్ల చేతిలో ఓటమిపాలయ్యారు. పీఎస్‌పీబీకి చెందిన జీఎం సశికిరణ్ కృష్ణన్ గెలుపు అవకాశాన్ని కోల్పోయినా 7.5 పాయింట్లతో టాప్‌లో కొనసాగుతున్నాడు. తమిళనాడుకు చెందిన జీఎం ఇనియన్ పి.ఏ., కేరళకు చెందిన ఐఎం గౌతమ్ కృష్ణ హెచ్. లు కూడా అతనితో సమంగా లీడ్‌లో చేరారు. ఇంకా రెండు రౌండ్లు మిగిలి ఉండటంతో టైటిల్ పోరు రసవత్తరంగా, ఉత్కంఠభరితంగా మారింది. పీఎస్‌పీబీకి చెందిన టాప్ జీఎంలు సూర్యశేఖర్ గాంగూలీ, అభిజీత్ గుప్తా, ఎస్.పీ. సేతురామన్ వరుసగా గోవా ఐఎం రిట్విజ్ పరాబ్, కేరళ ఐఎం గౌతమ్ కృష్ణ, తమిళనాడు ఐఎం మనిష్ ఆంటో క్రిస్టియానో చేతిలో ఓడిపోయారు. గియోకో పియానో గేమ్‌లో రిట్విజ్ పరాబ్, ఆరు సార్లు జాతీయ విజేత అయిన గాంగూలీపై అద్భుత విజయం సాధించాడు. రెండు పావులు కోల్పోయిన గాంగూలీ, చివరికి రిట్విజ్ క్వీన్ సాక్రిఫైస్ తో రెండో ర్యాంక్‌లో రెండు రూక్‌ల దాడి ఎదుర్కొని, **47 మూవ్‌లలో ఓడిపోయాడు.** క్వీన్స్ ఇండియన్ డిఫెన్స్ – కాస్పరోవ్ వెరీయేషన్ లో గౌతమ్ కృష్ణ, అభిజీత్ గుప్తాను ఎండ్‌గేమ్‌లో ఓడించాడు. ఒక చిన్న తప్పిదంతో అదనపు పావు సంపాదించిన గౌతమ్, కింగ్‌ను ప్రత్యర్థి క్యాంప్‌లోకి నడిపి, చివరికి అభిజీత్ క్వీన్ వదులుకోవాల్సి వచ్చింది. టాప్ బోర్డులో జీఎం సశికిరణ్ – ఐఎం ఎలెక్ట్ అయుష్ శర్మ పోరు డ్రాగా ముగిసింది. చెక్‌మేట్ చేసే అవకాశం ఉన్నా సశి చేసిన చిన్న తప్పుతో స్థితి మారిపోయి డ్రాకు ఒప్పుకోవాల్సి వచ్చింది. తమిళనాడు ఐఎం మనిష్ ఆంటో క్రిస్టియానో, పీఎస్‌పీబీ జీఎం సేతురామన్ ఆశలను పగలగొట్టాడు. వరుస తప్పిదాలతో సేతు తన పీస్‌లు కోల్పోగా, మనిష్ మూడు పీస్‌ల ఆధిక్యంతో ఘన విజయం

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467